

అనుకోని ప్రమాదాల వేళ

హెల్మెట్‌తో ప్రాణానికి రక్ష

- ప్రతి ద్విచక్రవాహనదారుడు ధరించాలి
- నవతెలంగాణతో సీపీ కల్మేశ్వర్

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్



సీపీ కల్మేశ్వర్

'ప్రమాదవశాత్తు చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం మృతులు ద్విచక్రవాహన దారులే. రోడ్డు ప్రమాద సమయంలో తలకు బలమైన గాయాలు కావడంతోనే మృత్యువాత పడుతున్నారు. అదే సమయంలో హెల్మెట్ ఉంటే గాయాలతో బయటపడే అవకాశం ఉంటది. హెల్మెట్ వినియోగంపై పోలీస్‌శాఖ తరపున అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. అయినా పలువురిలో మార్పు రావడం లేదు. అందుకు పంద్రాగస్టు నుంచి హెల్మెట్ ధారణ ఖచ్చితంగా అమలు చేస్తున్నాం. ప్రతి ద్విచక్రవాహన దారుడు హెల్మెట్ ధరించాలి. ఇదేదో ఫైన్‌ల కోసం అమలు చేస్తున్న నిబంధనకాదు. ప్రజల ప్రాణాల రక్షణలో భాగంగా పోలీస్‌శాఖ తరపున చర్యలు తీసుకుంటున్నట్టు' నిజామాబాద్ సీపీ కల్మేశ్వర్ తెలిపారు. హెల్మెట్ వినియోగంపై నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ విశేషాలు ఆయన మాటల్లో..

హెల్మెట్‌లేకనే మృత్యువాత

రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లేకపోవడంతోనే మృత్యువాత పడుతున్నారు. ప్రమాద సమయంలో తలకు బలమైన గాయాలు కావడంతో ఘటనా స్థలంలో కొందరు, తీవ్ర గాయాలతో ఆస్పత్రికి చేరిన తర్వాత మరికొందరు మృత్యువాత పడ్డారు. ప్రమాద సమయంలో హెల్మెట్ ఉంటే.. గాయాలతో బయటపడే అవకాశం ఉంది. ఇంటి పెద్దదిక్కును కోల్పోయి అనే ఇక్కట్లు పడుతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. అలా మరిన్ని కుంటుంబాలు శోకానికి గురికావొద్దనే ఉద్దేశ్యంతోనే హెల్మెట్ నిబంధనను ఖచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. హెల్మెట్ ధరించడంతో ఒక్క ప్రమాద సమయంలోనే కాకుండా.. వర్షం, ఎండ, చలి నుంచి మనల్ని కాపాడుతుంది.

హైవే మీదే కాదు.. పట్టణ కేంద్రాల్లోనూ ధరించాల్సిందే

కొందరు హైవేల మీద ప్రయాణ సమయాల్లో ధరిస్తున్నామని, కానీ పట్టణ కేంద్రాల్లో ఎందుకు ధరించాలని అడుగుతుంటారు. హైవేలతో పాటు పట్టణ కేంద్రాల్లో సైతం బైక్‌మీద ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ ధరించాల్సిందే. పట్టణ కేంద్రాల్లో చోటు చేసుకుంటున్న ప్రమాదాల్లోనూ ద్విచక్రవాహన దారులే మృత్యువాత పడుతున్నారు. వాహనాల మధ్య చిన్న గ్యాప్ ఉన్నా.. చొచ్చుకుని వెళ్లేందుకు ప్రయత్నిస్తూ.. సడెన్‌గా వాహనాలు ఎదురుగా వచ్చి చోటుచేసుకున్న ప్రమాదాల్లో సైతం ద్విచక్రవాహనదారులే మృతిచెందిన ఘటనలు కోకొల్లలు.







ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తుంది



• కామారెడ్డి అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్రంలో అనేక పత్రికలు పనిచేస్తున్నాయి. అవి వాటి వ్యాపారం, రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయి. వాటిలో నవతెలంగాణ పత్రిక మాత్రం కేవలం ప్రజల సంక్షేమం కోసం ముఖ్యంగా ప్రజల సమస్యలను అధికారులకు తెలిపేలా వార్తలు రాస్తూ ఉంది. అధికారులు ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కార మార్గాలు చూయిస్తున్నారు. నవతెలంగాణ పత్రిక మరింత అభివృద్ధిని సాధించాలి. నవతెలంగాణ పత్రికలో పనిచేసే విలేకరులు, పత్రికా యజమాన్యానికి, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు. మరెన్నో వసంతాలు జరుపుకోవాలని ఆశిస్తున్నాను.

నిబద్ధతకు ఆదర్శం నవతెలంగాణ



• బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ప్రజా సమస్యలు వెలికి తీయడంలో నవతెలంగాణ ముందు వరుసలో ఉంటుంది. నవతెలంగాణ పత్రిక విజయవంతంగా 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ పత్రిక యజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి, ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలుపుతున్నాను. అంకితభావంతో పనిచేస్తున్న విలేకరులు, సిబ్బంది ఈ పత్రికకు ఆయువు పట్టు. సమాజం పట్ల గౌరవంతో, ప్రజల పట్ల నిబద్ధతతో పని చేస్తున్న పత్రిక నవతెలంగాణ. ప్రజా కోణంలో వార్తలు, విశ్లేషణలు అందిస్తూ ఎప్పటికప్పుడు నూతన ఉత్తేజంతో నవతెలంగాణ పాఠకులకు చేరువవుతోంది. 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పత్రిక ఉన్నతికి కారణమైన ప్రతి ఒక్కరికీ అభినందనలు. భవిష్యత్తులో ఇది మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను.

నిరంతరం ప్రజల పక్షమే



• బోధన్ పట్టణ సీఐ వీరయ్య

నవతెలంగాణ-బోధన్

నవతెలంగాణ దినపత్రిక నిరంతరం ప్రజల పక్షమే ఉంటుంది. కార్మికులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో నవతెలంగాణ కృషి ఎనలేనిది. నిష్పాక్షపాతంగా వార్తలు రాయడంలో నవతెలంగాణ కృషి బాగుంది. నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా పత్రిక కార్యాలయ సిబ్బందికి, జర్నలిస్టులకు శుభాకాంక్షలు.

సమస్య ఎక్కడో నవతెలంగాణ అక్కడ



• రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్

నవతెలంగాణ-నసురుల్లాబాద్

సమస్యలు ఎక్కడుంటే అక్కడ నవతెలంగాణ పత్రిక విలేకరులు ఉంటారు. అనునిత్యం ప్రజల పక్షాన ఉంటూ గ్రామీణ ప్రాంత ప్రజల సాధక బాధకాలను, జరిగిన వాస్తవాలు ప్రజలు, అధికారుల ముందుకు ఎప్పటికప్పుడు తెస్తుంది. తాజా సమాచారాన్ని ప్రజలకు అందజేస్తున్న నవతెలంగాణకు 9వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు. రాబోవు రోజుల్లో ఈ పత్రిక మరింత ప్రజలకు చేరువై గ్రామీణ ప్రాంతం నుండి మొదలు కొని దేశం మొత్తంలో వివిధ భాషల్లో నవతెలంగాణ పత్రిక ఉండాలని కోరుకుంటున్నా. ఏ సమస్య ఉన్నా అది అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలి. అనుదినం నవతెలంగాణ మరింత అభివృద్ధి చెందాలి. 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా యజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు.

ప్రజా సమస్యలపై స్పందించేది



• కేంద్ర గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ప్రజా సమస్యలపై నిర్భయంగా స్పందించి రాసేది నవ తెలంగాణ పత్రిక. సమాజంలో పత్రికల పాత్ర చాలా క్రియాశీలకమైంది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులు, సమాజంలో అరాచకాలు, అసమానతలపైన నిర్భయంగా నవతెలంగాణ వార్తలు రాస్తుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పటికప్పుడు మేమున్నామంటూ ప్రజలకు భరోసానిచ్చే విధంగా పత్రిక ఉండాలి. నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు.

పేదల పక్షాన పోరాడేది



• బాన్సువాడ నియోజకవర్గం సీఐటీయూ నాయకుడు రవీందర్

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

బడుగు బలహీన వర్గాల, కార్మికుల పక్షాన ఉండి పోరాడే పత్రిక నవ తెలంగాణ. నిజాన్ని నిర్భయంగా రాసేపత్రిక నవ తెలంగాణ. ఏ వార్త అయినా ప్రజల కోణంలో చేరవేసేది నవతెలంగాణకే సాధ్యం. సకాలంలో వార్తలు అందించడంలో నవతెలంగాణకు సాటిలేదు. అన్ని వర్గాల ప్రజల కోసం ఓ పక్క అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులకు తెలియజేసేలా వార్తలు రాస్తోంది నవతెలంగాణ. 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న పత్రికకు, యజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి, ప్రత్యేక కృతజ్ఞతలు, శుభాకాంక్షలు.

ప్రజలను మేల్కొల్పే వార్తలు



• ఎల్లారెడ్డి సిడిపిఓ సరిత

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. నేను ప్రతి రోజు నవ తెలంగాణ పత్రిక చదువుతాను. ఇందులో ప్రజల్ని మేలుకొలిపే విధంగా వార్తల సమాచారం ఉంటుంది. పత్రికా రంగ విలువలు పెంచే విధంగా సమాచారం అందిస్తూ మంచి పత్రికగా పేరు పొందుతూ ముందుకు సాగాలి. వైజ్ఞానిక కోణంలో మరింత సమాచారం అందించాలి. విద్యారంగ అభివృద్ధికి తోడ్పడే సమాచారం ఉండాలని కోరుతున్నాను.

రైతుల పక్షాన నిలబడేది నవతెలంగాణ



• బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్

నవతెలంగాణ-బోధన్

రైతుల పక్షాన నిష్పక్ష పాతిగా వార్తలు రాస్తూ వారికి అండగా నిలుస్తుంది నవతెలంగాణ పత్రిక. కార్మికులు, కర్షకులకు అండగా ఉంటూ వారి సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో నవతెలంగాణ కృషి బాగుంది. ఈ పత్రిక నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ వారికి మరింత అండగా నిలవాలి. ప్రజాస్వామ్యానికి మూల స్థంభమైన మీడియాలో నవతెలంగాణ లాంటి పత్రిక ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది. నవతెలంగాణ పత్రిక 9వ వార్షికోత్సవ సందర్భంగా పత్రిక కార్యాలయాల సిబ్బందికి, విలేకరులకు శుభాకాంక్షలు.

మానవితో మహిళలకు సమాచారం



• ఎస్సీ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి రజిత

నవతెలంగాణ-కామారెడ్డి

మహిళలకు స్ఫూర్తినిచ్చే విధంగా నవతెలంగాణలో ప్రత్యేకంగా మానవి కాలాన్ని కేటాయించి అందులో మహిళల సాధించిన విజయాలను ఇస్తూ మహిళలు ముందుకు వెళ్లేందుకు స్ఫూర్తినిస్తున్నది నవ తెలంగాణ దినపత్రిక. వీటితోపాటు వివిధ వార్తలను ప్రచురిస్తూ పేదల కోసం నవతెలంగాణ పనిచేస్తున్నది. ఇందులో పనిచేస్తున్న సిబ్బందికి, విలేకరులకు తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ఒక నిబద్ధతతో కొనసాగుతున్న నవతెలంగాణ పత్రిక ఎల్లకాలం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను.

సమస్యల పరిష్కారానికి కృషి



• సాలూర తహసీల్దార్ రమేష్

నవతెలంగాణ-బోధన్

సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారానికి మార్గం చూపుతుంది నవ తెలంగాణ పత్రిక. సరికొత్త కథనాలు, ఆలోచింపజేసే విధంగా వార్తలు ప్రచురిస్తూ ముందుకు సాగుతున్న నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో నవతెలంగాణ కృషి అభినందించదగినది. నవతెలంగాణ పత్రిక సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రభుత్వానికి వారధి నవతెలంగాణ



• బాన్సువాడ మండల విద్యాధికారి నాగేశ్వరరావు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నవతెలంగాణ పత్రిక పనిచేస్తోంది. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి అధికారులకు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి వారధిగా నిలుస్తుంది. నవతెలంగాణ దినపత్రికలో ప్రతిరోజు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం నెలకొన్న సమస్యలను సేకరించి ప్రచురించడమే కాకుండా సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు దానిపై దృష్టిని సారిస్తుంది. 9వ వార్షికోత్సవం సందర్భంగా నవ తెలంగాణ కుటుంబ సభ్యులు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ఆరోగ్య సూచనలు ప్రచురించాలి



• మైపాల్ బీఫామ్, దేవి హాస్పిటల్ (ఎం.డి.)

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

నవతెలంగాణ దినపత్రిక సమాజంలో జరిగే వాస్తవ సమాచారాన్ని అందించడం అభినందనీయం. నవతెలంగాణ యజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. నవతెలంగాణ మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని కోరుకుంటున్నాను. నవతెలంగాణ దినపత్రికలో సీజనల్ వ్యాధులు ప్రబలే ఆయా కాలాల్లో దృష్టిలో పెట్టుకొని వైద్యుల సూచనలు, సలహాలు ప్రచురిస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

నిక్కచ్చిగా వార్తలు రాస్తుంది



• మాజీ జడ్పీటీసీ అల్లె లావణ్య రమేష్

నవతెలంగాణ-బోధన్

ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా వార్తలు రాస్తోంది నవతెలంగాణ దినప త్రిక. అందుకే నవతెలంగాణ కార్మిక, కర్షక, బడుగు, బలహీన వర్గాల పత్రికగా గుర్తింపు పొందింది. బోధన్ నియోజకవర్గంలో ప్రజల సమ స్యలను వెలికితీస్తూ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలిసేలా కృషి చేస్తు ంది నవతెలంగాణ పత్రిక. నవతెలంగాణ పత్రిక వార్షికోత్సవ సంద˘ర్భంగా పత్రిక విలేకరులందరికి, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు.

రాజకీయాలకు అతీతంగా



• బీర్కూర్ తహసీల్దార్ లత

నవతెలంగాణ-నసురుల్లాబాద్

రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న ఏకైక పత్రిక నవతెలంగాణ. నేటి సమాజం లో లాభార్జనే ముఖ్య ఉద్దేశంతో అగ్రవర్గాలకు కొమ్ముకాస్తున్న నేటి రోజులలో ప్రజాపక్షం తరపున నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న పత్రిక నవతెలంగాణ. ఈ సందర్భంగా నవ తెలంగాణ కుటుంబ సభ్యులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

పట్టణానికి మణిహారం.. సిద్దులగుట్ట

- సెంట్రల్ లైటింగ్‌తో ఘాట్‌రోడ్‌లో వెలుగులు
- మనసు దోచే ప్రకృతి సోయగాలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ధోబి ఘాట్ నిజామాబాద్ వెళ్లే రహదారి దగ్గర గల నవనాథ సిద్దుల గుట్ట పర్యాటక కేంద్రంగా సరికొత్త శోభను సంతరించుకుంటుంది. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే పీయూసీ చైర్మన్ ఆశన్న గారి జీవన్‌రెడ్డి సెంట్రల్ లైటింగ్‌తో జిగేల్ మంటున్న ఘాట్ రోడ్డుతో ప్రకృతి రమణీయతతో విశేషంగా ఆకట్టుకుంటుంది.

మూడు కిలోమీటర్ల మేర విస్తీర్ణంతో..

ప్రకృతి రమణీయమైన సిద్దుల గుట్ట పట్టణానికి మణిహారంగా నిలిచింది. నల్లని కొండరాళ్లతో సుమారుగా రెండు నుంచి మూడు కిలోమీటర్ల మేర విస్తీర్ణంలో కొండ విస్తరించి ఉన్నది. ఇక్కడ దేవాలయాలతో పాటు చిల్డ్రన్ పార్కు, మరుగుదొడ్లు, గోశాల చేశారు.





సినిమా షూటింగ్‌లు సైతం..

ప్రముఖ హీరో నాగచైతన్య నటించిన లవ్ స్టోరీ సినిమా షూటింగ్ సైతం సిద్దులగుట్ట పైనే జరిగింది. స్థానిక కళాకారులు సైతం తెలంగాణ జానపద గేయాలపై నృత్యాలను సిద్దుల గుట్ట పైనే చిత్రీకరిస్తున్నారు

రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద పిరమిడ్...

మానవ జీవితంలో అడుగడుగునా ఎదురయ్యే సవాళ్లు సమస్యలను ఎదుర్కొనడం కోసం ఎంతో ఆలోచిస్తూ ఒత్తిడికి గురి కావాల్సి వస్తుంది. దీంతో మానసిక స్థితిపై ఏకగ్రత కోల్పోయి ఒత్తిడికి లోనై ప్రశాంతతకు దూరమవు తున్నారు. వీటన్నింటిని సులువుగా ఎదుర్కొనేందుకు ధ్యానం ఒక్కటే మార్గమని నిపుణులు, వైద్యులు చెబుతుండగా పట్టణంలోని సిద్దుల గుట్టపై రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద పిరమిడ్ ఏర్పాటు చేశారు. పల్లెల్లో సైతం పిరమిడ్ ధ్యానానికి ప్రాధాన్యత పెరిగింది. రెండు మూడు సంవత్సరాల్లో వందలాది పిరమిడ్లు నిర్మితమయ్యాయి. ఇంటి పైన వేసుకుని చిన్న సైజు పిరమిడ్ అయిన కేవలం 50 వేలకు పైనే ఖర్చవుతుంది. కాగా సిద్దుల గుట్టపై పిరమిడ్ ధ్యాన్య మహాశక్తి క్షేత్రం ట్రస్టు పిఎస్ఎం ద్వారా సువిశాలమైన స్థలంలో తెలంగాణలోనే రెండో అతిపెద్ద పిరమిడ్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కోటి రూపాయల వ్యయంతో నిర్మాణం జరుగుతుండగా ప్రస్తుతం పనులు తుదిదశకు చేరుకున్నాయి. పట్టణానికి నలుదిక్కుల నుంచి ఈ పిరమిడ్ కనిపిస్తుంది. వచ్చే జనవరిలో ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నారు.. నందిపేట కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగి రాములు మహారాజ్‌తో పాటు ధ్యాన మాస్టర్ల పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. హ్యాపీ సండే పేరుతో పిఎస్ఎమ్ నిర్వహించే కార్యక్రమాల్లో పండగ వాతావరణం కనిపిస్తుంది. చిన్న పెద్ద అంతా కలిసి సామూహిక ధ్యానం చేసి ఆటపాటలతో ఉల్లాసంగా గడుపుతున్నారు.



వార్షికోత్సవ శుభాకాంక్షలు...

వందలాది మందితో ప్రత్యేక కార్యక్రమాలు..



నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజాసమస్యల పరిష్కారంలో నిర్విరామ కృషి చేస్తున్న నవ తెలంగాణ దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు. పిఎస్ఎం ద్వారా వంద లాది మందితో పిరమిడ్ ధ్యానాన్ని ప్రతి ఆదివారం ఒకచోట నిర్వహిస్తున్నాం. ధ్యాన ప్రాధాన్య తను వివరిస్తూ రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలోని వాడవాడల్లా ధ్యాన కేంద్రాలు ఏర్పాటు చేస్తాం.

సాయికృష్ణరెడ్డి, పిఎస్ఎం జిల్లా అధ్యక్షులు, న్యాయవాది.

రక్తదాతలు.. ప్రాణదాతలు

- 2007 నుంచి రక్తదాన సేవా కార్యక్రమాలు ప్రారంభం
- ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు
- చిన్నారుల కోసం 2500 యూనిట్ల రక్తం సేకరణ
- గవర్నర్ చేత ప్రశంసలు
- డెంగ్యూ ప్లేట్లెట్స్ వితరణ

నవతెలంగాణ-లింగంపేట్

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ నీల బాలచంద్రం (డాక్టర్ బాలు) ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో 2007వ సంవత్సరంలో కామారెడ్డి జిల్లా కేంద్రంగా రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేసి ప్రాణదాతలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

2007 నుంచి నేటి వరకు 17 సంవత్సరాల కాలంలో 25వేల యూనిట్ల రక్తాన్ని 250కి పైగా రక్తదాన శిబిరాలను నిర్వహించి వారి సేవలను గుర్తించి సామాజిక సేవలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు సాధించారు. కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రానికి చెందిన నీల బాలచంద్రం, నీల బైరయ్య స్వర్గీయ నీల విమల దంపతులకు జన్మించాడు. వృత్తిరీత్యా తండ్రి వ్యాపార వేత్తగా, తల్లి బీడీ కార్మికురాలు. మొట్టమొదట 72 మందితో ప్రారంభించిన రక్తదాన సేవలు నేటికి 3,500 మందితో రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక మాధ్యమాలు ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు ఫోన్ చేసిన వెంటనే వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడానికి నిరంతరాయంగా కృషి చేస్తున్నారు. యువతలో రక్తదానం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం యువత రక్తదానం చేసే విధంగా ప్రోత్సహించడం చేస్తున్నారు. డిగ్రీ యూనివర్సిటీ విద్యార్థుల స్వచ్ఛంద సంస్థల యువజన సంఘాల సహకారంతో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలోనే 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బాలు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఉత్తమ సామాజిక సేవా పురస్కారంతో పాటుగా 10116/- రూపాయల నగదును కూడా అందజేసింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ ఒక బంగారు, రెండు వెండి పతకాలను అందజేసి అభినందించారు. వ్యక్తిగతంగా 73 సార్లు రక్తదానం చేయడమే కాకుండా 100 మంది యువకుల చేత ప్రతి సంవత్సరం నాలుగు సార్లు రక్తదానం చేయిస్తూ వారికి రక్తదానం పట్ల ఉన్న బాధ్యతను పెంపొందిస్తున్నారు.

కామారెడ్డి జిల్లాతో పాటుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది రక్తదాతలను తయారు చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతూ డబ్బులేకున్నా సమాజ సేవ చేయవచ్చునని చాటిచెబుతున్నాడు బాలు.

కరోనా వ్యాధి ఉధృతంగా ఉన్న సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లడానికి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినప్పుడు కరోనా వ్యాధి ఉధృతంగా ఉన్న సమయంలో కూడా వారికి కావలసిన 100 యూనిట్ల ప్లాస్మాను ఎనిమిది వందల యూనిట్ల రక్తాన్ని సేకరించి ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి వేలాదిమంది ప్రాణాలను కాపాడారు. ప్రస్తుతం డెంగ్యూవ్యాధితో ప్లేట్లెట్స్ తగ్గడంతో నిరుపేదల నుంచి ధనికుల వరకు స్వచ్ఛందంగా ప్లేట్లెట్స్ 550 మందికి అందజేశారు. వారు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించిన సామాజిక సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఎన్నో అవార్డులను అందజేశారు. ఇలాంటి యువత నేటి సమాజానికి ఎంతో ఆవశ్యకమని వీరిని స్ఫూర్తిగా తీసుకొని యువత సమాజసేవ చేయడానికి ముందుకు రావాలని కోరుతున్నారు.

సేవ చేయడం అదృష్టం



ప్రాణాపాయస్థితి ఉన్నవారికి రక్తం ఇవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఎంతోమంది ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తమిచ్చి వారి ప్రాణాలు కాపాడుతున్నాం. అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం.

– డాక్టర్ బాలు, రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటర్.



రక్తదానం చేస్తున్న పలువురు



సన్మానం పొందుతున్న డాక్టర్ బాలు



మా బాబుకు ఇంకా రెండేండ్లయినా లేవు. స్మార్ట్ ఫోన్‌లో అన్ని చకచకా ఓపెన్ చేసేస్తాడంటూ ఒకరు... మావాడైతే మరీనూ... అంటూ మరొకరుచెప్పకుని తల్లిదండ్రులు మురిసిపోతుండటం చూస్తున్నాం. అయితే ఇటువంటి పరిస్థితి వల్ల పొంచి ఉన్న ప్రమాదాన్ని ముందుగానే గుర్తించాలని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఓ సర్వే ప్రకారం ప్రతి 50 మంది చిన్నారుల్లో ఒకరు ఆటిజం, ఏడీహెచ్‌టీ డిజార్డర్లతో బాధపడుతున్నట్టు వెల్లడైంది. మరోపక్క స్మార్ట్ ఫోన్‌కు బానిసైన యువతలో గేమింగ్ డిజార్డర్, ఇంటర్నెట్ ఆడిక్షన్స్ వారి వ్యక్తిత్వ మానసిక వికాసాన్ని దెబ్బతీస్తున్నాయని హెచ్చరిస్తున్నారు.

స్మార్ట్‌గా చిదిమేస్తోంది..



స్మార్ట్‌ఫోన్ల మాయలో చిన్నారులు, యువత

- మానసిక, వ్యక్తిత్వ వికాసంపై తీవ్ర ప్రభావం
- ప్రతి 50 మందిలో ఒకరికి ఆటిజం, ఏడీహెచ్‌డీ డిజార్డర్లు
- యువతలో గేమింగ్ డిజార్డర్, ఇంటర్నెట్ ఆడిక్షన్
- మానసిక వైద్యుల వద్దకు క్యూ కడుతున్న బాధితులు
- తల్లిదండ్రులు ముందే గుర్తించాలంటున్న నిపుణులు

నవతెలంగాణ - నిజామాబాద్

'స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉందంటే చాలు ప్రపంచం మొత్తం గుప్పెట్లో ఉన్నట్టు' అనడం అతిశయోక్తికాదు, ఇంటర్నెట్, వాట్సాప్, ఫేస్‌బుక్, ఆన్‌లైన్ షాపింగ్.. ఏదైనా స్మార్ట్ ఫోన్‌తోనే నిర్వహిస్తున్నారు. మొదట్లో సంపన్నులు స్టేటస్ సింబల్‌గా భావించిన స్మార్ట్‌ఫోన్ నేడు అందరికీ అందుబాటులోకి వచ్చింది. తక్కువ ధరల్లోనూ ఈ ఫోన్లు లభ్యమవుతుండటంతో అన్ని వర్గాల వారూ ఉపయోగిస్తున్నారు. వీటిలో ఆన్‌లైన్ గేమింగ్ సదుపాయం ఉండటంతో చిన్నారులు, యువత ఎక్కుగా ఆకర్షితులవుతున్నారు. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఇంటి వద్దనే ఉంటూ కాలక్షేపం కోసం పెద్దలు, ఆన్‌లైన్ పాఠాల కోసం చిన్నారుల్లో వీటి వినియోగం పెరిగింది.

స్మార్ట్ ఫోనును మొదట్లో కేవలం లగ్జరీ వస్తువుగానే భావించేవారు. రానురాను దాని వల్ల అనేక ఉపయోగాలు ఏర్పడ్డాయి. ఇంటర్‌నెట్ అనుసంధానంతో యువతకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటోంది. ఉపాధి, ఉద్యోగ అవకాశాలను వెతుక్కునేందుకు, ఇంటర్వ్యూలు వంటి వాటికి హాజరయ్యే సమయంలో ప్రపంచంలో ఉన్న అనేక విషయాలను తెలుసుకునేందుకు ఉపయోగపడుతోంది. యువతుల భద్రతకు అనేక అప్లికేషన్లు స్మార్ట్‌ఫోన్ ద్వారా పని చేస్తుంటంతో వారికి భరోసా దొరుకుతోంది. చేరాలనుకునే చోటును జీపీఆర్‌ఎస్ ద్వారా తెలుసుకోగలడం, అక్కడకు త్వరగా చేరడానికి వీలు కలుగుతుంది. వీడియో కాలింగ్ ద్వారా ప్రత్యక్ష పరిస్థితులను తెలుసుకునే వీలు కలుగుతోంది. ఇలా అనేక ప్రయోజనాలను స్మార్ట్‌ఫోన్లు అందిస్తున్నాయి.

ఉపయోగాలతోపాటే అనర్థాలు అనేకం

స్మార్ట్‌ఫోన్లు అతి వినియోగం వల్ల అనర్థాలూ అనేకం ఉన్నాయి. వైఫై, టెలికం కంపెనీల ఆన్‌లిమిటెడ్ డేటా ఆఫర్లతో వీటి వినియోగం బాగా పెరిగిపోయింది. ప్రధానంగా చిన్నారులు, యువతపై వీటి ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. సహజంగా ఉండే మానవ సంబంధాలకు విఘాతం కలుగుతోందని నిపుణులు అంటున్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులందరూ ఉన్నా పట్టించుకోకుండా ఎవరికి వారు గేమ్స్ ఆడుతూనో, చాటింగ్ చేస్తూ ఉండిపోతుండటంతో ప్రేమానురాగాలు తగ్గిపోతున్నాయి. ఇంటికి బంధువులు వచ్చినప్పుడు వారితో గడపాల్సిన సమయం కూడా స్మార్ట్ ఫోన్లు ఆక్రమించేస్తున్నాయి. ఎదురుగా ఉన్న స్నేహితులతో గడపాల్సిన చదువుకోవాల్సిన సమయాన్ని ఇవి హైజాక్ చేసేస్తున్నాయి.

వ్యవసనంగా స్మార్ట్‌ఫోన్ వినియోగం

మనిషి సగటున రోజుకు 7, 8 గంటలైనా నిద్రపోయవాలి. అయితే గంటల తరబడి గేమ్స్ ఆడటం, ఇంటర్‌నెట్‌ను బ్రౌజ్ చేయడం వల్ల యువత నిద్ర సమయం తగ్గి తీవ్ర మానసిక ఒత్తిడికి, అనారోగ్యానికి గురవుతున్నట్టు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. అశ్లీల వీడియోలు చూసే వారి సంఖ్య ఎక్కువగా ఉంటోంది. తిండి, నిద్ర లేకుండా ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుతున్న వారిలో ఇంటర్నెట్ అడిక్షన్, ఆన్‌లైన్ గేమింగ్ డిజార్డర్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. స్మోకింగ్, బెట్టింగ్, గాంబ్లింగ్ డిజార్డర్ల బారిన పడి తమ భవిష్యత్‌ను పాడుచేసుకుంటున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆయా సమస్యలతో మానసిక వైద్యులను సంప్రదిస్తున్న వారి సంఖ్య కూడా పెరిగిందని చెబుతున్నారు. చిన్నారులకు స్మార్ట్ ఫోనులు దూరంగా ఉంచడంతోపాటు ఆయా లక్షణాలు గుర్తిస్తే వెంటనే అవసరమైన వైద్యసదుపాయం అందించడం ద్వారా నయం చేయవచ్చని సూచిస్తున్నారు.

చిన్నారులపై చెడుప్రభావం

తమ పనికి ఆటంకం కలిగించరనే ఉద్దేశంతో పిల్లల చేతికి స్మార్ట్ ఫోన్లు పెడుతున్న తల్లిదండ్రుల సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. కాలక్రమంలో పిల్లలకు వ్యవసంగా మారి చేతిలో ఫోన్ ఉంటేనే గానీ ఏ పని చేయలేని స్థితిలోకి వారిని నెట్టేస్తోంది. చిన్నారుల్లో ఏడాది వయసు నుంచి మొదలయ్యే డెవలప్‌మెంట్ పిరియడ్‌పై ఫోన్లు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. చుట్టుపక్కల పరిసరాలు, వాతావరణాన్ని గమనించకుండా వారు ఫోన్‌లోని వీడియోలు, బొమ్మలపై లీనమైపోవడం వల్ల మాటలు రావడం ఆలస్యమవుతుందని, వేరే పిల్లలతో కలవకపోవడం, హావభావాలు వ్యక్తం చేయకపోవడం వంటి ఆటిజం లక్షణాలు కనిపిస్తాయంటున్నారు. 1990 దశకంలో 10వేల మందిలో ఒకరు మాత్రమే ఆటిజం సమస్యతో బాధపడేవారని, స్మార్ట్‌ఫోన్ల ప్రభావంతో ప్రస్తుతం 50 మందిలో ఒకరు ఈ సమస్యతో బాధపడుతున్నట్టు వివరిస్తున్నారు. ఈ సమస్యతో బాధపడుతున్న చిన్నారుల్లో వయస్సుకు తగ్గట్టుగా బ్రెయిన్ డెవలప్‌మెంట్ ఉండదని, 70శతం పిల్లల్లో బుద్ధి మాంద్యం కనిపిస్తోందంటున్నారు. దీంతోపాటు స్మార్ట్‌ఫోన్ ఎక్కువగా చూసే చిన్నారుల్లో ఏడీహెచ్‌సీ (అటెన్షన్ డిఫిసిటీ హైపర్ కెనిటిక్) డిజార్డర్ వచ్చి ఏ పనిపై దృష్టి సారించలేరని, మతిమరుపు సమస్య వస్తుందని, చెప్పిన మాట వినకుండా ఒక్కోసారి క్రూరంగా మారిపోతుంటారని వివరిస్తున్నారు.

చిన్నపిల్లల పట్ల జాగ్రత్తలు వహించాలి



- డాక్టర్ శరత్‌చంద్ర , ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు

స్మార్ట్‌ఫోన్ల ప్రభావంతో అనారోగ్య సంబంధిత కేసులు ఇటీవల కాలంలో బాగా పెరిగాయి. చిన్నారుల్లో ముఖ్యంగా ఆటిజం (ప్రవర్తనలో మార్పు) డిజార్డర్, ఏడీహెచ్‌సీ, గేమింగ్ డిజార్డర్ కనిపిస్తున్నాయి. గతంలో వారానికో నెలకో ఒక కేసు వస్తే ఇప్పుడు రోజూ ఇటువంటి కేసులు వస్తున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఫోన్లను వీలైనంత తక్కువ సమయం అలవాటు చేయాలి. ప్రవర్తనలో మార్పు వస్తే వైద్యులను సకాలంలో సంప్రదించాలి











నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

ప్రతి నిత్యం ప్రజలను అప్రమత్తం చేస్తు, అణగారిన వర్గాల గొంతుక వినిపిస్తూ, ముందుకు వెళ్తున్న నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...



ముజఫర్ బేగ్
సెక్రెటరీ కోటగిరి

మం॥ కోటగిరి, జిల్లా॥ నిజామాబాద్

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

ప్రతి నిత్యం ప్రజలను అప్రమత్తం చేస్తు, అణగారిన వర్గాల గొంతుక వినిపిస్తూ, ముందుకు వెళ్తున్న నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...



జి. సందీప్ ఎస్సై
కోటగిరి

మం॥ కోటగిరి, జిల్లా॥ నిజామాబాద్

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

- హెల్మెట్ ధరించకుండా వాహనం నడపరాదు
- మద్యం సేవించి వాహనం నడపరాదు
- మైనర్‌లకు వాహనాలు దయచేసి ఇవ్వకండి
- సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు
- రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకండి
- ఆర్‌టిఏ అధికారులు పేర్కొన్న విధంగా వాహనం
- ముందు వెనుక భాగం నెంబర్ ప్లేట్ తప్పనిసరి
  వాహన దారులు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు అన్ని పత్రాలు కలిగి ఉండవలెను
- అతివేగంగా వాహనం నడుపుట ప్రమాదకరం.



మీ శ్రేయోభిలాషి.. ఆర్మూర్
ఆర్‌టిఏ, పోలీసులు మరియు అధికారులు

నవ తెలంగాణ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి నిత్యం ప్రజలను అప్రమత్తం చేస్తు, అణగారిన వర్గాల గొంతుక వినిపిస్తూ, ముందుకు వెళ్తున్న నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...

మీ శ్రేయోభిలాషి..

మం॥ ఎల్లారెడ్డి, జిల్లా॥ కామారెడ్డి



నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..


నవతెలంగాణ దినపత్రిక అనుదినం వాస్తవాలను వెలికితీస్తూ, ధైర్యంగా, నిజాయితీగా ప్రజల పక్షాన వార్తలు రాస్తూ 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పాఠకులకు, యాజమాన్యానికి శుభాకాంక్షలు..



డా॥ రవి ప్రకాష్
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



రాథోడ్ భైల్ సింగ్
కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు
మరియు ఇంఛార్జ్



నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

ADMISSIONS ARE IN PROGRESS

విధేయత అనే ఆయుధంతో.. విశ్వసనీయత తో కూడిన విలువలతో.. విలువలు అనే సింహాసనం మీద విశ్వవిజేతగా నిన్ను కూర్చోబెట్టగలిగేదే.. విద్య

SHADAN PUBLIC SCHOOL
ENGLISH MEDIUM
Opp: 5th Town Police Staion Nagaram Nizamabad

నవ తెలంగాణ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి నిత్యం ప్రజలను అప్రమత్తం చేస్తు, అణగారిన వర్గాల గొంతుక వినిపిస్తూ, ముందుకు వెళ్తున్న నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...

నవతెలంగాణ 2015-2024 ANNIVERSARY CELEBRATIONS

మండల మహిళా సమైఖ్య - భీంగల్

మం॥ భీంగల్, జిల్లా॥ నిజామాబాద్

SRI SAI SCHOOL
ENGLISH MEDIUM
NURSERY TO 7th CLASS
RECOGNISED BY GOVT. OF TELANGANA

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

విధేయత అనే ఆయుధంతో.. విశ్వసనీయత తో కూడిన విలువలతో.. విలువలు అనే సింహాసనం మీద విశ్వవిజేతగా నిన్ను కూర్చోబెట్టగలిగేదే.. విద్య

MD. RAFI
M.Com.BED
Cell:8328542995
PRINCIPAL

Vill:- Gopalpet, Mdl:- Nagireddypet, Dist:- Kamareddy

నవతెలంగాణ 9వవార్షికోత్సవ శుభాకాంక్షలు..

ప్రతి నిత్యం ప్రజలను అప్రమత్తం చేస్తు, అణగారిన వర్గాల గొంతుక వినిపిస్తూ, ముందుకు వెళ్తున్న నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...



బర్ల మధుకర్
కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు
మం॥ కోటగిరి

మం॥ కోటగిరి, జిల్లా॥ నిజామాబాద్

నవ తెలంగాణ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ దినపత్రిక అనుదినం వాస్తవాలను వెలికితీస్తూ, ధైర్యంగా, నిజాయితీగా ప్రజల పక్షాన వార్తలు రాస్తూ 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పాఠకులకు, యాజమాన్యానికి శుభాకాంక్షలు..

నవతెలంగాణ 2015-2024 ANNIVERSARY CELEBRATIONS

గ్రామం॥ మం॥ తాడ్వాయి, జిల్లా॥ కామారెడ్డి

నవతెలంగాణ 9వవార్షికోత్సవ శుభాకాంక్షలు..

అనుదినం జనస్వరం అంటూ వాస్తవాలను వెలికి తీస్తూ, ధైర్యంగా, నిజాయితీగా ప్రజల పక్షాన వార్తలు రాస్తూ, 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా నవతెలంగాణ పాఠకులకు, ప్రకటనకర్తలకు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

మీ శ్రేయోభిలాషి,

గ్రామం॥ మం॥ తాడ్వాయి, జిల్లా॥ కామారెడ్డి

నవతెలంగాణ 9వవార్షికోత్సవ శుభాకాంక్షలు..

NAVATELANGANA 9th ANNIVERSARY
నవతెలంగాణ 2015-2024

అనుదినం జనస్వరం అంటూ వాస్తవాలను వెలికి తీస్తూ, ధైర్యంగా, నిజాయితీగా ప్రజల పక్షాన వార్తలు రాస్తూ, 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా నవతెలంగాణ పాఠకులకు, ప్రకటనకర్తలకు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు..


శ్రీ తిరుపతి రెడ్డి | కె. శ్రీనివాస్ | బి. కోటయ్య

మం॥ ఆర్మూర్, జిల్లా॥ నిజామాబాద్




నవతెలంగాణ 9వవార్షికోత్సవ శుభాకాంక్షలు..

ప్రతి నిత్యం ప్రజలను అప్రమత్తం చేస్తు, అణగారిన వర్గాల గొంతుక వినిపిస్తూ, ముందుకు వెళ్తున్న నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...



ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి
మాజీ జెడ్పీటీసీ
నాగిరెడ్డిపేట



ప్రతాప్ రెడ్డి
మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లారెడ్డి



MK ముజీబొద్దీన్

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

ప్రతి నిత్యం ప్రజలను అప్రమత్తం చేస్తు, అణగారిన వర్గాల గొంతుక వినిపిస్తూ, ముందుకు వెళ్తున్న నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...



తెల్ల లావణ్య అరవింద్ కుమార్

మం॥ కోటగిరి, జిల్లా॥ నిజామాబాద్

గల్ఫ్ కార్మికులకు అండగా

- వలస కార్మికుల సమస్యలను తీర్చేందుకు కృషి
- గల్ఫ్‌లో చనిపోయిన వారి మృతదేహాలను స్వగ్రామానికి తెప్పిస్తున్న కోటపాటి నర్సింహనాయుడు



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన ప్రవాస భారతీయుల హక్కులు సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నరసింహ నాయుడు గల్ఫ్ కార్మికుల సమస్యలు తీర్చడంలో నిర్విరామ కృషి చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం భరోసా..

ఎన్నో ఏళ్ల నుంచి గల్ఫ్ ప్రవాసులు కోరుతున్న ప్రత్యేక బోర్డు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖతను వ్యక్తం చేయడంతో వలస కార్మికుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. వలస జీవులకు అండగా తాము ఉన్నామంటూ రాష్ట్ర ప్రభుత్వం భరోసాను కల్పిస్తూ కార్మికుల కలలను సాకారం చేస్తూ ప్రత్యేక బోర్డు ఏర్పాటుకు ప్రకటన చేసింది..

గత అసెంబ్లీ ఎన్నికల నుంచి..

వలస కార్మికులు ఎన్నో ఏళ్ల నుంచి తమ కుటుంబాల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు లేదా ప్రవాసి విధానం(ఎన్నారై పాలసీ)అమలు చేయాలని కోరుతూనే ఉన్నారు. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గల్ఫ్ కార్మికుల ఆశలను నెరవేర్చే సాహసం చేయలేదు. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచి రాష్ట్రంలో గల్ఫ్ అంశం చర్చకు వచ్చింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమం విషయమై స్పష్టమైన హామీ ఇచ్చింది. గల్ఫ్ వలస కార్మికుల కుటుంబాల ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థులకు గంపగుత్తగా పడడంతోనే కొన్ని నియోజకవర్గాల్లో సానుకూల ఫలితాలు లభించగా అప్పటి నుంచి గల్ఫ్ బోర్డు అంశం ఏదో ఒక విధంగా చర్చకు వస్తూనే ఉంది.

నిర్దిష్టమైన విధానం లేక..

ఉమ్మడి జిల్లాల నుంచి గల్ఫ్‌తోపాటు ఇతర దేశాలకు వలస వెళ్తున్న కార్మికుల సంఖ్య ప్రభుత్వం వద్ద లేదు. నిర్దిష్టమైన విధానం లేకపోవడంతో ఏ దేశంలో తెలంగాణ వాసులు ఎంతమంది ఉన్నారు.జ అనే వివరాలు నమోదు కాలేదు. గత బీఆర్ఎస్ పాలనలో గల్ఫ్ వలస కార్మికులు నిర్లక్ష్యానికి గురయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. కేరళ తరహాలో విదేశాలకు వలస వెళ్లే కార్మికుల సంఖ్య ఇతర వివరాలను నమోదు చేసే ప్రక్రియపై ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేస్తుంది.

గల్ఫ్ బాధితులకు అండగా కోటపాటి..

పట్టణానికి చెందిన ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక నాయకులు కోటపాటి నరసింహ నాయుడు గల్ఫ్ బాధితుల పక్షాన నిర్విరామ పోరాటం చేస్తున్నారు గల్ఫ్ దేశాలలో చనిపోయిన వారి మృతదేహాలను స్వదేశానికి రప్పించే ప్రయత్నంలో కోటపాటి నిర్విరామ కృషి చేస్తున్నారు . మస్కట్ ఒమాన్ మలేషియా దేశాలలో ఏజెంట్ల మోసాల వల్ల ఇబ్బందులు పడుతున్న తెలంగాణ యువకులను స్వరాష్ట్రానికి రప్పించే ఏర్పాట్లు చేయాలని సంబంధిత నాయకులను అధికారులను సైతం కలిసి కోరారు ఇటీవల జిల్లాలోని డొంకేశ్వర్ మండలం నూతపల్లి గ్రామానికి చెందిన పుట్ట సాయన్న సౌదీ అరేబియాలో గుండెపోటుతో మరణించారు మెండోరా మండల వాసి వినోద్ బెహరాన్‌లో మృతిచెందగా మృతదేహాలను స్వదేశానికి తెప్పించారు ఇటీవల మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని కలిసి గల్ఫ్ దేశాల్లో ఉన్న ప్రవాసుల కోసం " ప్రత్యేక సంక్షేమ బోర్డు" ఏర్పాటుకు చర్యలు తీసుకోవడానికి చొరవ తీసుకొని , తెలంగాణ గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలని, గల్ఫ్‌లో మృతి చెందిన వారికి 5 లక్షల నష్టపరిహారం, తిరిగి వచ్చిన వారికి పునరావాసం తదితర డిమాండ్లు డిమాండ్లతో వినతి పత్రం అందజేశారు .



ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని సన్మానిస్తున్న కోటపాటి

కార్యాచరణ చేపట్టాలి..

వలస కార్మికుల సంక్షేమం గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు సమన్వయం చేసుకొని కార్యాచరణ చేపట్టాలి. నా వంతు గల్ఫ్ కార్మికుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తున్నాను.

– కోటపాటి నరసింహ నాయుడు, ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షులు. ఆర్మూర్

18 సంవత్సరాల నుండి...

గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రవాస భారతీయుల సంక్షేమ వేదికను 18 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. గల్ఫ్ బాధితులు ఏ ఏ దేశాల్లో ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో వివిధ ఎంబీసీల సహకారంతో, వివిధ దేశాల్లో ఉన్న ఎన్జీవోల సహకారంతో ఇప్పటివరకు 400 నుండి 300 వరకు మృతదేహాలను గల్ఫ్ నుండి తెప్పించారు. ఎన్నో వందల మంది జైళ్లలో మగ్గుతున్న వారిని రప్పించారు. గల్ఫ్ కార్మికులు పనిలేక ఇబ్బందులు పడుతున్న ప్రత్యేక పాలసీల రూపొందింపజేసి ఉద్యమానికి శ్రీకారం చుట్టడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యను గుర్తించే విధంగా నిర్విరామంగా కృషి చేస్తున్నారు కోటపాటి.



విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం

- సిద్ధార్థ పాఠశాల ప్రిన్సిపాల్ గంగారెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

విద్యార్థి భవిష్యత్తే ప్రధాన లక్ష్యంగా సిద్ధార్థ పాఠశాల కొనసాగుతుందని ప్రిన్సిపాల్ గంగారెడ్డి అంటున్నారు. మండలంలోని కలిగోట్ గ్రామంలో సిద్ధార్థ స్కూల్ స్థాపించి 20 సంవత్సరాల నుండి విద్యార్థుల భవిష్యత్తే ప్రధాన లక్ష్యంగా నాణ్యమైన విద్యతో పాటు చక్కని సంస్కారాన్ని అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగుతున్న ఏకైక విద్యాసంస్థగా నిలుస్తుంది. అనుభవం, అంకితభావం గల మేనేజ్మెంట్ ఉపాధ్యాయులతో విద్య బోధన కొనసాగుతుంది. అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమ విద్య, ప్రతి తరగతిలో పరిమిత సంఖ్యలో విద్యార్థులు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ.. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ... క్రమశిక్షణకు మారుపేరు సిద్ధార్థ పాఠశాలగా ఉంటుంది.

ప్రతి సంవత్సరం మండలంలోని అత్యధిక మోడల్ స్కూల్ గురుకుల నవోదయ సైనిక్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో సీట్లు సాధిస్తున్న ఏకైక విద్యా సంస్థ. ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపేందుకు సంతోషిస్తున్నాం. తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ గంగారెడ్డి తెలిపారు.

రాళ్లవాగు అందాలు.. ఆకర్షణీయం



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనాపూర్ గ్రామ శివారులోని రాళ్ళ వాగు ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి గురువారం అర్ధరాత్రి నుండి అలుగు పారుతుంది. వర్షాకాల ఆరంభం నుండి అడపదడప కురిసిన వర్షాలకు తోడు కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్టు నిండి పదిహేను రోజుల క్రితమే అలుగు పారింది. అటు తరువాత మళ్లీ వర్షాలు లేకపోడంతో అలు పారడం అగిపోయింది.మళ్ళీ గత రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి వర్షం నీరు వచ్చిచేరుతుండడంతో మళ్ళీ అలుగు పారడం మొదలయ్యింది.దీంతో ఖరీఫ్ సాగుకు ఎలాంటి ఇబ్బంది లేకపోవడంతో ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతుల్లో ఆనందం వ్యక్తమవుతుంది.కాగా ప్రాజెక్టు నిండి అలుగు పారుతుండడంతో పాటు ప్రాజెక్టు పరిసరాలు అహ్లాదకరంగా ఉండడంతో సెలవు రోజుల్లో పర్యటకులు కూడా ప్రాజెక్టును సందర్శించి, ఎంజాయ్ చేస్తున్నారు.

గుర్తుతెలియని మెసేజ్ లింకులు ఓపెన్ చేయొద్దు

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- మొబైల్ ఫోన్స్ పోతే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి
- నిజామాబాద్ నగర సిఐ నరహరి



నవతెలంగాణ-కంఠేశ్వర్

గుర్తుతెలియని వ్యక్తుల గురించి మెసేజ్‌లు, వస్తే లింకులను ఓపెన్ చేయకూడదని, సైబర్ నేరాల పట్ల ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని మొబైల్ ఫోన్లుపోతే పోలీస్ స్టేషన్లో తప్పనిసరిగా ఫిర్యాదు చేయాలని నిజామాబాద్ నగర సిఐ నరహరి సూచించారు.

ఎవరైనా మొబైల్ ఫోన్‌పోతే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అన్నారు. మొబైల్ ఫోన్ పోయిన చోరికి గురైనా www.ceir.gov.inCEIR అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సెల్‌ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని అన్నారు. సెల్‌ఫోన్ పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ వెబ్‌సైట్ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. సిఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారుల వివరాలను నమోదు చేసు కుంటే మొబైల్స్‌ను ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. సెల్‌ఫోన్ల రికవరీ కోసం ప్రతి పోలీస్ స్టేషన్‌లో శిక్షణ పొందిన ప్రత్యేక టీమ్ ఉందని అన్నారు. సిఈఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కూడా చేస్తున్నామని తెలిపారు. పోయిన సెల్‌ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత సమాచారం ఆధారంగా తీవ్ర నష్టాన్ని కలిగిస్తుం దని అన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్ల ను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నం దున ప్రతి ఒక్కరూ సిఈఐఆర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ ఫోన్‌లు కొనే ముందు అప్లికేషన్లో ఫోన్ యొక్క వివరాలు ఐఎంఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ స్టేటస్ తెలుస్తుందన్నారు. ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే మెసేజ్లు కానీ, లింక్స్ కానీ ఓపెన్ చేయరాదని, గుర్తుతెలియని(అనౌన్) ఆప్స్ ఇన్‌స్టాల్ చేయరాదని అన్నారు.

ఆన్లైన్లో లోన్లు ఇస్తాం.. మీ మొబైల్ నెంబర్‌పైన బహుమతులు వచ్చాయి.. లాటరీ తగిలింది.. ఉద్యోగాలు ఇస్తాం.. లాంటి మెసేజ్‌లు వచ్చినా కూడా వాటిని నమ్మరాదని అన్నారు. దానితోపాటు బ్యాంక్ అకౌంట్ ఫ్రీజ్ అయింది.. మీ అకౌంట్ నెంబర్ పైన రివార్డ్ పాయింట్స్ పొందడానికి ఆప్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవడం లాంటి మెసేజ్లను నమ్మకూడదని, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా మొబైల్ నెంబర్‌కు వచ్చిన ఓటిపిని అడిగితే వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ కూడా ఇవ్వరాదని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే 1930కి కాల్ చేసి వివరాలు తెలియజేయాలని, సైబర్ నేరానికి సంబంధించిన అన్ని ఆధారాలను పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని పట్టణ సిఐ నరహరి తెలిపారు.



c
m
y
k

నాయకుడిని కాదు.. ప్రజలకు సేవకుడిని

- నా జీవితం నియోజకవర్గ ప్రజలకు అంకితం
- బలం, బలగం ప్రజలే
- నియోజకవర్గ అభివృద్ధికి రూ.250 కోట్లు
- నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు
- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

నవతెలంగాణ-లింగంపేట్

'నేను నాయకుడిని కాదు. ప్రజలకు సేవకుడిని' అని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్‌రావు అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

'నాయకులు రాజకీయాలు ఉన్నప్పుడు వస్తారు పోతారు కానీ సేవకుడు మాత్రం నిరంతరం ప్రజల మధ్యనే ఉండి ప్రజలకు సేవకునిగా పని చేస్తారు. రాజకీయాలు ఎప్పుడూ శాశ్వతం కాదు. రాజకీయాలు, పార్టీలు పక్కన పెట్టి ప్రజల పక్షాన, పేదల పక్షాన ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాను. నా రాజకీయ జీవితం ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు అంకితం చేస్తున్నాను. నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తాను. నా బలం, నా బలగం నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలే. పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేసే అదృష్టం నాకు కలిగింది. ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు.

కరోనా కాలంలో..

కరోనాతో ప్రజలు భయభ్రాంతులకు గురై ప్రాణాలు విడిచి పెడుతున్న సమయంలో ప్రాణాలు అరచేతిలో పట్టుకొని ప్రజల మృత్యువాత పడుతుంటే కరోనా వలన ఊపిరితిత్తులు దెబ్బతిని ఎంతోమంది ప్రాణాలు గాలికి కలిసిపోయాయి. సమయానికి ఆక్సిజన్ దొరకక, బెడ్స్ దొరకక ఎంతమంది తమ ప్రాణాలను విడిచి పెట్టారో. అలాంటి సమయంలో మానవత్వంతో ఆలోచించి ఆక్సిజన్ దొరకగా అల్లాడుతున్న పేద ప్రజలకు 'నేనున్నాను' అంటూ ఆదుకున్నాను. నా ట్రస్టు ద్వారా ఆక్సిజన్ కృత్రిమ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

యంత్రాలను తయారుచేసి ఎవరైతే బాధలో ఉన్నారో వారికి ఇంట్లోనే ఆక్సిజన్ యంత్రాలను అమార్చి వారికి ధైర్యం అందించాం. ప్రజల శ్రేయస్సు కొరకు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో మెడికల్ క్యాంపులు పెట్టి ప్రజలకు సేవ చేశాం. గ్రామగ్రామాన హైఫ్లోరైడ్ ద్రావణాన్ని పిచికారీ చేయించి కరోనా భారి నుంచి వందలాదిమందిని కాపాడాం. ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేసి రోజువారీగా వందలాది మందికి ఉచితంగా సేవలు అందించాం.

బలం బలగం ప్రజలే..

నా బలం, బలగం ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలే. పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నియోజకవర్గంలో మారుమూల గ్రామాలతో పాటు గిరిజన తండాలకు కూడా కొత్త రోడ్లు, బ్రిడ్జిలు, రోడ్ల మరమ్మతులు, శిథిలావస్థకు చేరుకున్న జీపీ భవనాలు, అద్దె భవనాల్లో కొనసాగిస్తున్న అంగన్వాడీలకు అంగన్వాడీ బిల్డింగ్‌ల కొరకు రూ.244.83 కోట్లు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపాం.

ఎల్లారెడ్డి మున్సిపల్ అభివృద్ధికి 25 కోట్లు, మినీ ట్యాంక్ బండ్, పార్క్‌ల ఏర్పాటుకు కృషి, పార్క్ కోసం 2 ఎకరాల భూమిని కేటాయించాం. నియోజకవర్గంలో ఆయా గ్రామాలలో నీటి సమస్యను తీర్చే దిశగా సుమారుగా 300 బోర్లు వేయించాం. తాగునీటిని అందించాం. గాంధారి మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణాన్ని మంజూరు చేయించాం. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ప్రజలకు పట్టణాలకు ధీటుగా స్విమ్మింగ్ ఫూల్ మంజూరు చేయించాం. ఆరోగ్య రీత్యా ఆసుపత్రిలో ఉన్న వారికి దాదాపు 120 ఎల్‌వోసీలు మంజూరు చేశాం. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలు, గిరిజనతండాలు, రహదారులు లేని గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.36 కోట్లు మంజురు చేశాం. లింగంపేట్ మండల కేంద్రంలోని మత్తడి పోచమ్మ ఆలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించాం. నియోజకవర్గంలో భూగర్భజలాలు పెరగడానికి చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రూ.22 కోట్లు మంజురు చేయాలని ప్రాతిపాదనలు పంపాం. కాళేశ్వరం 22 ప్యాకేజీలో పెండింగ్ ఉన్న పనులు పూర్తి మొత్తంలో పూర్తి చేసేలా నిధులు మంజూరు చేయాలని కోరాం. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించి తీరుతాం.

నిరుద్యోగులకు ఉపాధి..

నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో అధికశాతం మంది నిరుద్యోగులు ఉన్నారు. వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాను. నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఉపాధి కోసం దూరప్రాంతాలకు, పట్టణ ప్రాంతాలకు, దుబాయి లాంటి ప్రాంతాలకు బతుకుదెరువు కోసం వెళ్తున్నారు. వారికోసం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించి తీరుతాం. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా నెరవేరుస్తాం. నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా.'ను అని ఎమ్మెల్యే మదన్‌మోహన్ తెలిపారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజలకు ప్రభుత్వానికి వారధి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డా. రవి ప్రకాష్

నవతెలంగాణ-మాక్లూర్



ప్రజలకు, అధికారులకు ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ దిన పత్రిక పనిచేస్తోంది. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నిర్భయంగా వెలికి తీసి ప్రభుత్వ దృష్టికి తీసుక వెళ్ళడంలో నవతెలంగాణ పత్రిక ముందుంటుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుంది. పత్రికల్లో పనిచేస్తున్న యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

నవతెలంగాణ ప్రజల పత్రిక

- బిజెపి మండల అధ్యక్షులు రామవత్ సురేష్ నాయక్

నవతెలంగాణ-మాక్లూర్



నవతెలంగాణ దినపత్రిక ప్రజల పత్రిక. ప్రజలు సమస్యలను గుర్తిస్తూ అధికారులకు, ప్రజాప్రతి నిధులకు చేరవేయడంలో ముందుంటుంది. నవతెలంగాణలో వార్తలు నిజనిర్ధారణ చేస్తూ ప్రచురిస్తుంది. నవతెలంగాణ ఏర్పడిన నాటి నుంచి 9 సంవత్సారాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవతెలంగాణ యాజ మాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.

పిహెచ్‌సి పరిధిలో స్వచ్ఛదనం-పచ్చదనం

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని కిసా న్‌నగర్ పిహెచ్‌సి పరిధి లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సబ్ సెంటర్‌తో పాటు కిసాన్ నగర్ పీహెచ్‌సిలో గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో ఆస్పత్రి ఆవరణలో, పరిసర ప్రాంతాలు శుభ్రపరచాం. పిచ్చి మొక్కలు తొలగించి ప్లాంటేషన్ చేశాం.

సీజనల్ వ్యాధులు- చర్యలు

ప్రస్తుతం దోమల కారణంగా సీజనల్ వ్యాధు లు ముఖ్యంగా డెంగ్యూ, టైఫాయిడ్ నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. ఫ్రైడే డ్రైడే నే కాకుండా ప్రస్తుతం ప్రతి మంగళవారం కూడా డ్రైడే నిర్వహిస్తున్నాం. ఇందు లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు తగిన సూచనలు చేస్తునాం. సీజన్ వ్యాధులపై వారికి అవగాహన కల్పిస్తున్నాం.

ఆరోగ్య సిబ్బంది ద్వారా సర్వేలు

సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే నిర్వహి స్తూ జ్వరం సర్వే కూడా ఆశా కార్యకర్తల ద్వారా నిర్వహి స్తున్నాం. మామూలు జ్వరం ఉన్న వాళ్లకు మందులు ఇచ్చి జ్వరం ఎక్కువగా ఉంటే ల్యాబ్ టెస్ట్ చేస్తున్నాం. ప్రతిరోజు 50 నుంచి 60 ఇల్లు సర్వే చేయడం జరుగు తుంది. ప్రతిరోజు సర్వే రిపోర్ట్ అధికారులకు పంపిస్తున్నాం.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శిబిరాలు



సీజనల్ వ్యాధులపై హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాం. ఇటీవల బోదేపల్లి, వన్నెల్ (బి), బాల్కొండలో క్యాంప్ నిర్వహించాం.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి

సీజనల్ వ్యాధులపై ముందస్తు హెచ్చరిక ఉం డడంతో వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. రెండు నెలల ముందు నుంచే చర్యలు చేపట్టాం. ఇటీవల ఆరోగ్య సిబ్బందితో ఒకేరోజులో మాస్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చాం. కాబట్టి ప్రస్తుతం తక్కువ స్థాయిలో జ్వరాల కేసులు నమోదవుతున్నాయి. ప్రతిరోజు 80-100 వరకు ఓపి వస్తున్నారు. అందులో సీజనల్ వ్యాధుల వాళ్ళు చాలా తక్కువగా ఉన్నారు. ఇప్పటివరకు మలేరియా టైఫాయిడ్ పాజిటివ్ కేసులు నమోదు కాలేదు. ఇటీవల బాల్కొండలో నిర్వహించిన క్యాంపులో ఒక డెంగ్యూ కేసు నమోదు అయింది. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. చికిత్స అందిస్తున్నాం.

ప్రజలు పరిశుభ్రత పాటించాలి



సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి. వ్యక్తిగత శుభ్రత చాలా అవసరం. ఒకవేళ జ్వరం వస్తే వెంటనే స్థానిక ఆసుపత్రిని సంప్రదించాలి. సీజనల్ వ్యాధి బారిన పడినవారు సరైన మోతాదులో ఆహారం మందులు తీసుకోవాలి. ముఖ్యంగా షుగర్ డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు తగిన జాగ్రత్తలు పాటించాలి. త్వరలోనే కిసాన్ నగర్ పీహెచ్‌సీ పరిధిలో పూర్తిస్థాయి ఆరోగ్య సిబ్బంది ద్వారా హెల్త్ క్యాంపు నిర్వహిస్తాం.

విద్యుత్ వినియోగంలో భద్రతను పాటించాలి


అవగాహన కల్పిస్తున్న అధికారులు

- ఎస్ఈ రమేష్ బాబు

నవతెలంగాణ-లింగంపేట్

గ్రామాల్లో సన్న చిన్న కారు రైతులు, గృహ వినియోదారులు విద్యుత్తు వినియోగంలో భద్రతను పాటించాలని ఎస్ఈ రమేష్ బాబు తెలిపారు. నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు గృహ వినియోదారులు భద్రతలు పాటించాలని వివరించారు. 'గ్రామాల్లో విద్యుత్ వినియోగంపై భద్రతలపై అవగాహన కల్పిస్తున్నాం. రైతులకు పంట పొలాల వద్ద విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిస్తున్నాం.' అని తెలిపారు.

వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

'తెగిపడిన విద్యుత్ తీగలను, వర్షాల కారణంగా విద్యుత్ స్థంభాలను ముట్టుకోవడం వలన విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారు. పైవాటిని గమనించిన వెంటనే సమీపంలోని విద్యుత్ అధికారికి తెలియజేయాలలి. వారు వీటిని వెంటనే సరి చేస్తారు. అనుమతి లేని వ్యక్తులు/వినియోగదారులు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు ఫ్యూజులు మార్చటం, సర్వీస్ వైర్లు, వీధి దీపాలను సరిచేయటం కారణంగా విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారు. పై వాటికి దూరంగా ఉండండి. ప్రమాదాలకు గురికాకండి. జాగ్రత్తలు పాటించాలి. వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్ల వాల్వులు, సర్వీస్ వైర్లకు ఇన్సులేషన్ సరిగా లేకపోవడం కారణంగా విద్యుత్ సరఫరా జరిగి ఏమరుపాటులో వాటిని తాకటం వలన ప్రమాదాలు జరుగుతాయి. పై వాటిని ఉపయోగించే ముందు సరైన జాగ్రత్తలు వహించి ప్రమాదాలను నివారించాలి.' అని సూచించారు.



















ఎస్సారెస్పీకి కొనసాగుతున్న స్వల్ప ఇన్‌ఫ్లో

నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు స్వల్ప ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. శుక్రవారం 3872 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు ప్రధాన కాలువలకు సాగు అవసరాల కోసం 3872 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులు(80.5 టీఎంసీల)కు గాను ప్రస్తుతం 1082.10 అడుగుల(51.023 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. గతేడాది ఇదే సమయానికి 1090.60 అడుగుల(78.868 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. జూన్ 1వ తేదీ నుంచి మంగళవారం వరకు ప్రాజెక్టుకు 52.247 టీఎంసీల నీరు వచ్చి చేరగా.. 8.744 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేశారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఫ్లెక్సీ వివాదం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మధ్య ఫ్లెక్సీగా వివాదం శుక్రవారం చోటుచేసుకుంది. వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి అనుచరులు వారి నివాసం వద్ద రుణమాఫీ నేపథ్యంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలో స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు ఫోటో లేకపోవడంతో ఎమ్మెల్యే అభిమానులు నిరసన వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ పాటించడం లేదని ఆరోపిస్తూ ఫ్లెక్సీలను తొలగించారు. కాగా అదే క్రమంలో సుభాష్ రెడ్డి అనుచరులు షబ్బీర్ అలీ, సుభాష్ రెడ్డి ఫోటోలను కూడా మదన్మోహన్ రావు అనుచరులు ఫ్లెక్సీలో పెట్టడం లేదని ఆరోపించారు.



ఫ్లెక్సీని తొలగిస్తున్న కార్యకర్తలు

పెట్టుబడి సాయం లేనట్లేనా?

- ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా అందని రైతు భరోసా
- విధివిధానాలు ఖరారు చేయని ప్రభుత్వం
- ఆందోళన చెందుతున్న రైతులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



వానాకాలం సీజన్ ఆరంభమై రెండు నెలలు గడుస్తున్నా రైతులకు పెట్టుబడి సాయం అందించడంపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసు కోకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు భరోసా అందిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొంది. గత యాసంగి సీజన్‌లో పాత పద్ధతిలోనే ఎకరానికి రూ.5 వేల చొప్పున సాయం అందించారు. వర్షాకాలం సీజన్ లో మార్పులు చేసి సాగు చేసే భూములను లెక్కించి సాయం అందిస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అలాగే బడ్జెట్ సమావేశాల్లో చర్చించి ఎన్ని ఎకరాల వరకు రైతుభరోసా అందించాలనే నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ పెద్దలు వెల్లడించారు. శాసనసభ సమావేశాలు ముగిసి పోయినా పెట్టుబడి సాయంపై ఎలాంటి ప్రకటనా రాకపోవడంతో రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది రైతులుండగా.. రూ.260 కోట్ల మేర పెట్టుబడి సాయం కింద రైతులకు నేరుగా బ్యాంక్ ఖాతాలో నగదు జమ అయ్యేది. పెద్దకొడప్‌గల్ మండలంలో మొత్తం 7036 మంది రైతులు ఉండగా గత రబీలో 6783 మందికి రూ.7,47,69,952 కోట్ల సాయం అందించారు. గతంలో ఎన్ని ఎకరాలు ఉన్నా రైతుబంధు అందించారు. తాము మాత్రం పక్కాగా వ్యవసాయ భూములు అందులోను పరిమితిని విధించి రైతు భరోసా అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఇప్పటి వరకు రైతుభరోసా అంశంపై ఎలాంటి చర్చ లేకపోయింది. రుణమాఫీ మూడు విడతలు మాఫీ కాగా.. చాలా మంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

రైతుభరోసాపై ప్రభుత్వం ప్రకటిస్తే తప్ప తాము ఏమి చేయలేమని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు, ట్రాక్టర్ల అద్దె కోసం ఇప్పటి వరకు ఖర్చు చేసినా కలుపు ఇతర పనుల కోసం డబ్బులు అవసరమని రైతులు అంటున్నారు. పెట్టుబడి సాయం త్వరగా అందించాలని కోరుతున్నారు.

నిదులు విడుదల చేయాలి

కర్తల్ నాయక్ రైతు



రైతు భరోసా కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.7,500 చొప్పున ఈ సీజన్ నుంచే రైతుల ఖాతాల్లో జమ చేయాలి. చిన్న సన్నకారు రైతులు ఎంతోమంది సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

ఎదురుచూస్తున్నాం

సాయ గౌడ్ రైతు



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు రూ.7500 చొప్పున ఈ సీజన్ నుంచే రైతుల ఖాతాల్లో జమ చేయాలి. చిన్న సన్నకారు రైతులు ఎంతో మంది సాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడిచిపోయింది. పంట పెట్టుబడికి డబ్బులు లేక అప్పులు చేశాం. మున్ముందు మరింత అవసరాలు ఉన్నాయి. ఇప్పుడు వేసే ఉపయోగం.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైటాయించిన పలువురు బాధితులు

పైసలిస్తేనే పని చేస్తారటా

- రెవెన్యూ కార్యాలయం నిర్వాకం
- నిరసన వ్యక్తం చేసిన బాధితులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయంలో పైసలు ఇస్తేనే పనిచేస్తున్నారని ఆరోపిస్తూ బాధితులు శుక్రవారం కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మూడు నెలల నుండి తిరిగినా పని కాలేదని అదే విధంగా గత 15 రోజుల నుంచి తిరుగుతున్నా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని బాధితులు శుక్రవారం నిరసనకు దిగారు. నాగిరెడ్డిపేట్‌కు చదిన కమ్మరి అంజయ్య అల్లుడు పరమేష్ గత 15 రోజుల నుండి కార్యాలయం చుట్టూ తిరిగిన సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని నిరసనకు దిగారు. అదేవిధంగా కమ్మరి అంజయ్య మాట్లాడుతూ నెల రోజుల క్రితం భూ మార్పిడి చేయడానికి మీ సేవలో చలాన్ కట్టిన తర్వాత 12 వేల రూపాయలు అదనంగా వసూలు చేశారని ఆయన ఆరోపించారు. ధర్మారెడ్డి గ్రామానికి చెందిన గొల్లపల్లి బాలయ్య అత్త పేరుపై ఉన్న 12 కుంటల భూమిని కూతురు ఎల్లవ్వపై మార్పిడి చేయడానికి గత మూడు నెలలుగా తిరుగుతున్నా పని చేయడం లేదని తాను కూడా మధ్యవర్తిని సంప్రదిస్తే తన పని కూడా అవుతుందని డబ్బులు ఇస్తేనే కార్యాలయంలో పనిచేస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఈ విషయమై తహసీల్దార్ లక్ష్మణ్‌ను వివరణ కోరగా.. కార్యాలయం పేరు చెప్పి గాని మా పేరు చెప్పి గాని మా సిబ్బంది డబ్బులు ఎవరూ వసూలు చేసినట్లు తన దృష్టికి రాలేదని తెలిపారు. తమ పేరు చెప్తూ ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హాస్టల్స్ మెస్ చార్జీలు పెంచాలి

- జీజీకాలేజీ అభివృద్ధికి నిధులు కేటాయించాలి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టళ్ల సమర మోటార్ సైకిల్ యాత్ర ప్రారంభం
- యాత్రను ప్రారంభించిన మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను ప్రభుత్వం పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జీజీ కళాశాలలోని ఎస్టి గర్ల్స్ హాస్టల్ నుండి యాత్రను రమేష్‌బాబు జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను కాంగ్రెస్ ప్రభుత్వం పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిజి కళాశాల అభివృద్ధికి రూ.200 కోట్ల రూపాయలను కేటాయించాలని అన్నారు. కానీ రాజకీయ నాయకులు జి.జి కళాశాలను రాజకీయాల మీటింగ్లకు వాడుకుంటున్నా అభివృద్ధి చేయడంలో చిత్తశుద్ధి లేదని అవేదన వ్యక్తం చేశారు.



ఎస్ఎఫ్ఐ మోటార్‌సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న రమేశ్‌బాబు



హాస్టళ్ల సందర్శనకు తరలుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ.. ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో కనీస మౌలిక సదుపా యాలను కల్పించాలని విద్యార్థిని లకు హెల్త్ కిట్స్ అందించాలని అన్నారు. అదేవిధంగా అద్దె భవనాలలో ఉన్న హాస్టళ్లకు పక్కా భవనాలను నిర్మించాలని హాస్టళ్లకు ఇన్చార్జీలు గా ఉన్న వార్డెన్లకు పర్మినెంట్ వార్డులను నియమిం చాలని ఈ యాత్ర కొనసాగుతుం దని అన్నారు. అదేవిధంగా సకలంలో స్కాలర్షిప్‌ను ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో అధిక నిధులను కేటాయించాలని నాణ్యత కలిగిన భోజనాన్ని అందించే కృషి చేయాలని అన్నారు. దుబ్బా పాఠశాలలో గేమ్స్ ఎక్విప్మెంట్స్‌ని అందించాలన్నారు. సర్వేలో వచ్చిన సమస్యల పైన ఈ నెల 27న జిల్లా కలెక్టరేట్ ముట్టడి ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక, జిల్లా నాయకులు దినేష్, రాజు, వినీత్, నగర ఉపాధ్యక్షులు కార్తీక్, జిషాన్ పాల్గొన్నారు.

కలెక్టర్ వస్తేనే పనులు చేపడతారా?

- అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- దుమ్మా కొట్టిన ఆస్పత్రి వైద్యుడికి మెమో ఇవ్వాలని ఆదేశం

నవతెలంగాణ-బిచ్కుంద

తాను వస్తున్నారని తెలుసుకొని హడావుడిగా చేపట్టిన పారిశుద్ధ్య పనులను గమనించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ కలెక్టర్ వస్తేనే పనులు చేపడతారా అని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బిచ్కుంద మండల కేంద్రంలో పర్యటించారు. ముందుగా ఐటిఐ కళాశాలను సందర్శించగా కళాశాలలో విద్యార్థుల సంఖ్య సిబ్బంది వివరాలు ఎన్ని రకాల కోర్సులు నిర్వహి స్తున్నది తదితర విషయాలను కళాశాల ప్రిన్సిపల్ కలెక్టర్‌కు వివరించారు. కేజీబీవిని సందర్శించి నాలుగు లక్షల రూపాయలతో చేపడుతున్న నీటి వసతి, ఫ్లోరింగ్ పనులు పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్టాక్ రూమ్ లో నిలువ చేసిన వంట సామాగ్రిని పరిశీలించి ఎప్పటికప్పుడు తాజా కూరగాయలను మెనూ ప్రకారం వండి వడ్డించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు సేకరిస్తున్న రుణమాఫీ కానీ రైతుల వివరాలను పరిశీలించారు. రైతుల వద్ద పూర్తి వివరాలు సేకరించి పోర్టల్‌లో నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. కమ్మరి చెరువు వద్ద గల పల్లె ప్రకృతి వనం సందర్శించి మొక్కలు వాడిపోకుండా సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలనిసూచించారు. హడావుడిగా చేపట్టిన పారిశుద్ధ్య పనులను గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. మినీ ట్యాంక్ బండ్‌పై ఆకతాయిలు మద్యం సేవిస్తున్నా రని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో రాత్రి సమయంలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు ఆదేశించారు. ఎంఎల్ఎస్ పాయింట్ సందర్శించి బియ్యం నిల్వలు ఎన్ని రేషన్ షాపులకు బియ్యం సరఫరా చేస్తున్నారని వివరాలు అడగగా గోదాం ఇంచార్జీ శ్రీనివాస్ స్టాక్ రిజిస్టర్‌లు బియ్యం సరఫరా వివరాలు స్టాక్ ఉన్న బియ్యం నాణ్యత తదితర విషయాలను వివరించారు. రాత్రి సమయాల్లో అను మతులు లేకుండా లారీల ద్వారా ఇసుక రవాణా చేస్తున్నారని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.



ఆస్పత్రిలో సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్



కేజీబీవీలో భోజనం పరిశీలిస్తూ..

అనంతరం బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్ కాళిదాస్ తమ విధులకు హాజరు కాకపోవడంతో వెంటనే మెమో ఇవ్వాలని డిసిహెచ్ ఎస్ విజయ లక్ష్మిని ఆదేశించారు. ఎక్స్ రే గదికి తాళం ఉండడంతో ఇక్కడ పనిచేయాల్సిన ఎక్స్ రే టెక్నీషియన్‌ను బాన్సువాడకు డిప్యూటేషన్ వేసారని తెలపగా వెంటనే డిప్యూటేషన్ క్యాన్సల్ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా విద్యాధికారి రాజు, బాన్సువాడ ఆర్డిఓ రమేశ్ రాథోడ్, మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డిఓపిడీ చందర్ నాయక్, తహసిల్దార్ సురేష్, ఎండిఓ గోపాలకృష్ణ ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

అటవీభూమిని దున్నితే కేసులు

- రేంజ్ అధికారి రవి మోహన్‌భట్
- చదును చేస్తున్న 5 ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి



అటవీశాఖ అధికారులు సీజ్ చేసిన ట్రాక్టర్‌లు

అటవీ ప్రాంతంలో మూడు చోట్ల అక్రమంగా ట్రాక్టర్‌లతో చదును చేస్తున్న ఐదు ట్రాక్టర్‌లను పట్టుకొని సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్టు ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్ శుక్రవారం తెలిపారు. ఇందల్‌వాయి రేంజ్ పరిధిలో ధర్పల్లి సెక్షన్‌లోని దుబ్బాక బీట్ అటవీ ప్రాంతంలోని కంపార్ట్‌మెంట్ నెంబర్ 383లో ట్రాక్టర్‌తో చదును చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో దాడి చేయగా ఒక ట్రాక్టర్‌ను, నిజామాబాద్ సౌత్ రేంజ్ పరిధిల లోని ఇందల్‌వాయి మండలంలోని గండి తండా పంచాయతీ పరిధిలోని మంచిప్ప సెక్షన్ లోని బాడ్సి బీట్ అటవీ ప్రాంతంలోని కంపార్మెంట్ నెంబర్ 138, డిచ్‌పల్లి మండలంలోని దూస్ గం బీట్ పరిధిలోని కంపార్మెంట్ నెంబర్ 136లో అటవీ ప్రాంతంలో నాలుగు ట్రాక్టర్‌లను పట్టుకొని సీజ్ చేసినట్టు తెలిపారు.

రేంజ్ అధికారి రవి మోహన్ భట్ ఆధ్వర్యంలో డిప్యూటీ రేంజ్ అధికారి తూకారం రాథోడ్, బీట్ అధికారులు, సిబ్బందితో కలిసి శుక్రవారం వెకువ జామున ఆటవీ ప్రాంతంలో చదును చేస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకొని ఇందల్ వాయి రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు రేంజ్ అధికారి వివరించారు. డ్రైవర్‌కు వివరాలను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి ఎలాంటి అనుమతులు లేకుండా చదును చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా రేంజ్ అధికారి రవి మోహన్ భట్ మాట్లాడుతూ పచ్చగా ఉండే అటవీ ప్రాంతంలో చెట్లను నరికి వేస్తూ ఆక్రమంగా భూములను చదును చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇదే కాకుండా మళ్లీ అదే విధంగా వ్యవహరిస్తే ఉన్నతధికారుల ఆదేశాల మేరకు పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. అటవీ సంపద అందరిదని దీనిని రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎక్కడైనా అక్రమంగా కలప ఇసుక మొరం భూములను ఆక్రమించిన, రవాణా చేస్తున్న ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం అందజేసి సహకరించాలని ప్రజలకు సూచించారు. ఈ దాడుల్లో బీట్ అధికారులు ఎంఎ ఖాదిర్, ఎస్.వినయ్, పి.ప్రవీన్, బెస్ క్యాంప్ సిబ్బంది ఎల్. ప్రవీన్, పి. విలాస్ రావ్, సెక్షన్ అధికారి ఏ సాయికుమార్, బీట్ అధికారులు సాయికృష్ణ, ప్రవీణ్, ప్రశాంత్, శశిధర్, వంశీ, పోషన్న, బేస్ క్యాంప్ సిబ్బంది రవి, సంతోష్, దేవిదాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

వచ్చీరాని వైద్యంతో
ప్రాణం తీస్తున్న పలువురు ఆర్ఎంపీలు

- తాజాగా భిక్కనూర్‌లో వైద్యం వికటించి యువకుడు మృతి
- రెండు రోజుల క్రితం లింగంపేట్ మండలంలో ఘటన
- జ్వరంతో వెళ్తే.. శవమై తిరిగొచ్చాడు
- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని స్థానికుల ధర్నా
- పోలీసుల జోక్యంతో శాంతించిన బాధితులు

నవతెలంగాణ-భిక్కనూర్



రాస్తారోకో చేపట్టిన బంధువులు, స్థానికులు.. స్వామి(ఫైల్)

ప్రథమ చికిత్సకే పరిమితమవ్వాల్సిన పలువురు ఆర్ఎంపీలు.. వచ్చిరాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. రెండు రోజుల క్రితం లింగంపేట్ మండలం భయంపల్లిలో ఆర్ఎంపీ చికిత్సతో యువకుడు మృతిచెందగా.. తాజాగా భిక్కనూర్ పట్టణ కేంద్రంలో మరో యువకుడు మృతిచెందాడు. మెడలో స్టెతస్కోప్ వేసుకొని ఇంజక్షన్‌లు, సెలెన్‌లు పెడుతూ ఎంబీబీఎస్‌లను మించిపోతున్నారు. వచ్చిరాని వైద్య చేస్తుండగా.. సదరు రోగులు ప్రాణపాయ స్థితికి వచ్చేసరికి పెద్దాస్పత్రికి తరలించాలని సూచిస్తూ చేతులు విదిల్చు కుంటున్నారు.

వైద్యం వికటించి యువకుడు మరణించిన ఘటన భిక్కనూరు పట్టణ కేంద్రంలో చోటుచే సుకుంది. స్థానికుల వివరాల ప్రకారం భిక్కనూరు పట్టణానికి చెందిన స్వామి (35)కి తీవ్ర జ్వరం రావడంతో రెండురోజుల క్రితం పట్టణ కేంద్రంలో ఓ ఆర్ఎంపీ దగ్గరకు తీసుకెళ్లారు. చికిత్స చేసిన తర్వాత జ్వరం తగ్గకపోవడంతో మరోసారి గురువారం అదే ఆర్ఎంపీని సంప్రదించగా గ్లూకోజ్, ఇతర ఇంజక్షన్‌లు ఇచ్చి చికిత్స చేశారు. పరిస్థితి విషమిం చడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆస్పత్రికి తీసుకె ళ్లాలని సూచించారు.



ఆందోళన చేస్తున్న వారిని సముదాయిస్తున్న పోలీసులు

వైద్యుడి సూచనల మేరకు కామారెడ్డి తీసుకెళుతున్న సమయంలో మార్గమధ్యలో స్వామి మరణించాడు. సదరు ఆర్ఎంపీ చికిత్స కారణంగా వైద్యం వికటించి స్వామి మరణిం చినట్లు ఆరోపిస్తూ స్థానికులు, బంధువులు శుక్రవారం వైద్యుడితో వాగ్వాదానికి దిగారు. న్యాయం కోసం గంటపాటు రోడ్డుపై బైతాయించి రాస్తారోకో చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని బాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. మృతుడు స్వామికి భార్య పిల్లలు ఉన్నారు.

కేవలం జ్వరం కారణంగా వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్తే శవమై ఇంటికి వచ్చాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్లక్ష్యంగా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. గతంలో కూడా భిక్కనూర్ పట్టణ కేంద్రంలో వైద్యం వికటించి వృద్ధుడు, వ్యక్తి మరణించిన ఘటనలను చోటు చేసుకున్నాయి. ఈ మధ్య కాలంలో కొందరు ఆర్ఎంపి, పి ఎం పి వైద్యులు నరాలకు ఇంజక్షన్లు చేస్తూ, హెవీడోస్ మందుల కారణంగా వైద్యం వికటిస్తున్నాయని, ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని పట్టణంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఖమ్మం ఏడీ.. నిజామాబాద్‌లో ప్రత్యక్షం

- జనరల్ ఆస్పత్రి డైట్ టెండర్ కోసం స్క్రూటినీకి రావడంతో సర్వత్రా విమర్శలు
- అవకతవకలకు పాల్పడే అవకాశం ఉన్నట్టు టెండర్‌దారుల ఆందోళన



ఏడీని నిలదీస్తున్న టెండర్‌దారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డైట్ కోసం టెండర్లు దాఖలు చేయగా.. శుక్రవారం కలెక్టరేట్ స్క్రూటీ నిర్వహించారు. అయితే గతంలో జీజీహెచ్‌లో పని చేసిన ఏడీ సంతోష్ ఇటీవల ఖమ్మంకు బదిలీఅయి అక్కడ బాధ్యతలు స్వీకరించగా.. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రత్యక్షమయ్యారు. ఆయన హాజరు కావ డంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమైయ్యాయి. తన అనుయాయులకు టెండర్ ఇప్పిందుకు ప్రయత్నం చేస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కాగా పలు వురు టెండర్‌దారులు ప్రశ్నించడంతో నెమ్మదిగా జారుకున్నారు. వివరాల్లోకి వెళ్తే..

ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, వైద్యులకు భోజనం సరఫరా చేసేందుకు ఇచ్చిన కాంట్రాక్టు ముగియడంతో కొత్తగా టెండర్‌ల కోసం దరఖాస్తులు ఆహ్వానించారు. గత జులై 12 నుండి 20 వరకు టెండర్లు వేసే అవకాశం ఉండడంతో 12 మంది డైట్ టెండర్లు పాల్గొన్నారు. వీరికి తాజాగా స్క్రూటీ నిర్వహించి డ్రా తీసేందుకు సమావేశం నిర్వహించారు. అయితే ఈ ప్రక్రియకు గతంలో ఇక్కడ పని చేసిన ఏడీ సంతోష్ రావడం అనేక అనుమానాలకు తావిస్తుంది. సదరు ఏడీ జులై 21న ఇక్కడి నుంచి బదిలీ అయి 22న ఖమ్మం ఆస్పత్రిలో జాయిన్ అయ్యారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ఇంచార్జ్ ఏడీగా పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ ఈ టెండర్ లో పాల్గొనవలసి ఉండగా బదిలీ అయిన ఉద్యోగి పాల్గొనడం విమర్శలకు దారితీసింది. ఏ హోదాలో పాల్గొంటున్నారని టెండర్ దాఖలు చేసిన వారు ప్రశ్నించడంతో అక్కడి నుంచి జారుకున్నారు. కాగా గందగోళం ఏర్పడంతో డ్రా ప్రక్రియ మంగళవారానికి వాయిదా పడింది. గతంలో డైట్ లో ఉన్న వారికే ఈ టెండర్ దక్కేలా కొందరు ఉద్యోగులు హస్తం ఉందని అందుకే ఎక్కడికో వెళ్లిన ఏడి శుక్రవారం స్క్రూటీనీలో పాల్గొనే డ్రాలో ప్రత్యక్షమయ్యారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

నవతెలంగాణ
నిజామాబాద్
శనివారం | ఆగస్టు 24, 2024 | www.navatelangana.com

ప్యూరిఫైడ్ మిషన్ వితరణ


పాఠశాలకు ప్యూరిఫైడ్ అందజేసిన పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని సుంకెట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం 2002 బ్యాచ్ విద్యార్థులు ప్యూరిఫైడ్ మిషన్ శుక్రవారం వితరణ అందజేశారు. రూ.65 వేల నిధులతో వీటిని ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు సంతోష్ తెలిపారు. పాఠశాలల విద్యార్థుల సౌకర్యార్థం పూర్వ విద్యార్థులు అందించిన ప్యూరిఫైడ్‌ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

డాక్టర్ చంద్రశేఖర్ వాసంకు ఫెలో-తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అవార్డు



అవార్డును అందుకుంటున్న డాక్టర్ చంద్రశేఖర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగం సహా ఆచార్యులు డాక్టర్ చంద్రశేఖర్ వాసం సైన్స్ అండ్ టెక్నాలజీలో చేసిన అత్యుత్తమ పరిశోధనలకు ప్రత్యక్ష ఎంపిక విధానం ద్వారా ఫెలో-తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యం.యాదగిరి డాక్టర్ చంద్రశేఖర్‌ను అభినందించారు.

ఘనంగా నేషనల్ స్పేస్ డే


పాఠశాలలో నేషనల్ స్పేస్ డేలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని శాంభవి హైస్కూల్‌లో నేషనల్ స్పేస్ డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు జాతీయ అంతరిక్ష పరిశోధనలకు సంబంధించి వివిధ రాకెట్ నమూనాలను, అంతరిక్ష శాటిలైట్ నమూనాల చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బొట్ల మధుసూదన్ రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలవైపు కూడా మొగ్గు చూపాలని, నేషనల్ స్పేస్ డే వేడుకల్ని పురస్కరించుకొని విద్యార్థులకు స్పేస్‌కు సంభదించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మండలానికి రెండు క్యాంపులు నిర్వహించాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

మండలానికి రెండు క్యాంపులు నిర్వహించాలని రెడ్‌క్రాస్ సభ్యులు పేర్కొన్నారు. మండల డివిజన్, నిజామాబాద్ అర్బన్, జిల్లా కమిటీల బాధ్యులందరికి నిజామాబాద్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బుస్సా ఆంజనేయులు విన్నవిస్తూ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. డెంగ్యూ జ్వరాలు అధికంగా వస్తున్నాయి. వారికోసం ప్లేటిలెట్స్ దాతలు కూడా అవసరం. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని మండలానికి రెండు క్యాంపులు నిర్వహించి బాధితుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యూత్ రెడ్‌క్రాస్ ముందుకు రావాలని కోరారు.

మా హయాంలోనే ఫంక్షన్‌హాల్ మంజూరు

- టెండర్ కాపీని గ్రామకమిటీకి అందజేసిన బీఆర్ఎస్ నాయకులు


టెండర్ కాపీని గ్రామకమిటీకి అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలో 50 లక్షల రూపాయలతో నిర్మించబోయే ఫంక్షన్ హాల్ నిర్మాణ టెండర్ కాపీని బీఆర్ఎస్ నాయకులు గ్రామకమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం, మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ... 2023లో ఏర్గట్ల మండలకేంద్రంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం అప్పటి మాజీ మంత్రి, ప్రస్తుత బాల్కొండ ఎమ్మెల్యే కృషితో 50 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, ఆ సమయంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో టెండర్ ఓపెన్ అవడానికి అలస్యమయ్యిందని అన్నారు. ప్రస్తుతం ఉప్లూర్‌కు చెందిన వ్యక్తికి టెండర్ దక్కిందని, స్థానిక కాంగ్రెస్ నాయకులు కొందరు ప్రచారం చేసుకుంటున్నట్లుగా ఈరవత్రి అనిల్, మానాల మోహన్ రెడ్డి సహకారం ఇందులో లేదని అన్నారు. కేవలం ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి కృషివల్లే ఏర్గట్లలో ఫంక్షన్‌హాల్ నిర్మాణం జరుగబోతుందని, గ్రామ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఇందులో భాగంగా మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్, నాయకులు బర్మ చిన్న నర్సయ్య,బద్దం ప్రభాకర్,దేవుడు నర్సయ్య, కొలిప్యాక శ్రీనివాస్, జైనొద్దీన్, రొక్కెడ మోహన్, ఈరపట్నం నరేష్, గ్రామకమిటీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

బీసీల కోసం పొలిటికల్ పార్టీ అవసరం

- అల్లుగోని అశోక్ గౌడ్

నవతెలంగాణ-బాల్కొండ

బీసీల కోసం బీసీల పొలిటికల్ పార్టీ ఆవశ్యకత ఎంతైనా ఉందని బహుజనుల కోసం జాతీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నట్టు అబ్బగోని అశోక్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని, బీసీలు విద్యా ఉద్యోగ రాజకీయపరంగా పూర్తిగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా బీసీల తలరాతలు మారట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ మహిళలకు తమ పార్టీలో ప్రత్యేక స్థానాన్ని కేటాయిస్తామని, తెలంగాణ ఉద్యమం తరువాత రాబోయేది బీసీల ఉద్యమమేనని బహుజనుల నూతన జాతీయ పొలిటికల్ పార్టీ వ్యవస్థాపకులు, పార్టీ అధ్యక్షుడు అబ్బగోని అశోక్ గౌడ్ తెలిపారు.

వ్యక్తిగత సమస్యలతో విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని పోచమ్మగల్లికి చెందిన గడ్డం గడ్డం రవళి (24) అనే విద్యార్థిని వ్యక్తిగత కారణాలతో గురువారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గడ్డం రాజేశ్వర్ పెద్ద కూతురు రవళి ప్రస్తుతం హైదరాబాద్‌లో చదువుకుంటుంది. బుధవారం హైదరాబాద్ నుండి తన ఇంటికి వచ్చింది. గురువారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సుమారు సాయంత్రం 7గంటల సమయంలో రవళి తన బెడ్ రూమ్ లోని ఫ్యాన్‌కి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వ్యక్తిగత సమస్యలతోనే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆమె తండ్రి రాజేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు పోలీసులు తెలిపారు.

బయోజైమ్ ప్రగతి స్కాలర్షిప్ అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం బయోస్టాడ్ కంపెనీ బయోజైమ్ ప్రగతి స్కాలర్షిప్‌లను అందజేశారు. ఇందల్‌వాయి మండలకేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం బయోజైమ్ పుట్టినరోజు సందర్భంగా ఒక్కొక్క విద్యార్థికి 2500 రూపాయల చొప్పున మెరిట్ కలిగిన 10 మంది విద్యార్థులకు బయో స్టార్ట్ కంపెనీ ప్రతినిధి సెల్స్ మేనేజర్ కృష్ణారెడ్డి, లక్ష్మి నర్సయ్య (శ్రీ స్వామి అయ్యప్ప పెస్టిసైడ్స్) వారి ఆధ్వర్యంలో స్కాలర్షిప్ పంపిణీ చేశారు. అనంతరం బయోస్టార్ ఇండియన్ లిమిటెడ్ డిస్ట్రిబ్యూటర్ వసుధ అగ్రో కెమికల్స్ ప్రొప్రైటర్ గంగాధ, టిఎం కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పిల్లల చదువుకు ఉపకార వేతనం ఎంతగానో సహకరిస్తుందని అన్నారు. వారు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో రైతుల మరో ఉద్యమం

- రెండు లక్షల రుణమాఫీ కోసం నేడు చలో ఆర్మూర్
- ఉత్తర తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేసిన ఉద్యమాలు


(ఫైల్) ఆందోళన చేస్తున్న రైతులు

నవతెలంగాణ-ఆర్మూర్

రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందంటూ నేడు పట్టణంలోని మామిడిపల్లి సాయి గార్డెన్‌లో రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో చలో ఆర్మూర్ నిర్వహించనున్నారు.

రైతు ఉద్యమాలకు కేంద్ర బిందువుగా..

రాజకీయ పార్టీల ఎజెండాలు ఎన్నికల ఫలితాలను కూడా శాసించే స్థాయిలో ఉద్యమాలు నడిపిన చరిత్ర జిల్లా రైతులకు ఉండడం గమనార్హం. రైతు ఉద్యమాలకు కేంద్ర బిందువులుగా డివిజన్ రైతన్నల ఉద్యమాలు తలుచుకుంటేనే ప్రధాన రాజకీయ పార్టీలు ఉలిక్కిపడే పరిస్థితి గత ఎన్నికల ఫలితాల్లో చూపించారు. ఎన్నికల ఫలితాలను తారుమారు చేసి దేశ రాజధాని ఢిల్లీకి తగిలేలా చేసిన నేపథ్యం జిల్లా ప్రాంత రైతులది కావడం విశేషం.

2006 నుంచి 2020 వరకు రైతు ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో..

2006 సంవత్సరంలో పసుపు క్వింటాలుకు రూ.1200లోపే పలుకగా రైతులు ఎకరానికి రూ.25వేల వరకు నష్టపోయారు.. దీంతో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి రైతులంతా ఏకమై ఉద్యమ బాట పట్టారు. 2007 ఫిబ్రవరి 6న పసుపు రైతులు జాతీయ రహదారులను దిగ్బంధించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ నిరసన జిల్లా ఉద్యమాల చరిత్రలో కొత్త ఒరవడిని సృష్టించింది. అప్పటి ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి మద్దతు ధర ప్రకటించారు.

2008లో మళ్లీ అదే పరిస్థితి నెలకొనగా స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో 300 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. 2009లో ప్రతికూల పరిస్థితులను తట్టుకోలేక రైతులు పసుపు పంట విస్తీర్ణం తగ్గించారు. దీంతో క్వింటాలు రూ.15 వేల నుంచి 18 దాకా పలికింది.

2010లో శాశ్వత మద్దతు ధర కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ రైతులు ఢిల్లీలో ధర్నాకు దిగారు. 2011లో రాష్ట్ర ప్రభుత్వం నాలుగువేల మద్దతు ధర నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా, కేంద్రం అదే ధరను మద్దతు ధరగా నిర్ణయించగా పెట్టుబడి వ్యయం కూడా తిరిగి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పసుపు రైతులకు మేలు జరగలేక పాలకులు రైతుల డిమాండ్లకు అనుగుణంగా స్పందించని కారణంగా రైతులు గిట్టుబాటు ధర కోసం అన్నదాతలు గత కొన్ని ఏళ్లుగా ఆందోళనలకు దిగడం ఆనవాయితీగా వస్తుంది. అన్నదాతలను శాంతింప చేసేందుకు కంటితడుపు చర్యలు చేపడుతున్న పాలకులు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేయడం లేదని 2020 సంవత్సరం నవంబర్ 23న పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా జాతీయ రహదారిపై రైతులు ధర్నా చేపట్టారు..

2008 ఆందోళన.. 2009లో ఓటమి..

2008 సంవత్సరం ఆర్మూర్ ప్రాంతంలో ఎర్రజొన్న విత్తనాల కొనుగోలు వ్యవహారంలో ఎగిసిపడిన ఆందోళన కారణంగా 2009 అసెంబ్లీ ఎన్నికల్లో బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమైంది. పట్టణంలో ఎర్రజొన్న రైతులు చేసిన ఉద్యమం పోలీసుల కాల్పులు కొంతమంది రైతులకు తూటాలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. అదే రోజు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్మూర్‌కు వచ్చి రైతుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

2019లో పార్లమెంటుకు నామినేషన్ దాఖలు చేసిన రైతులు..

2019లో జిల్లా పార్లమెంటు స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన రైతులు ప్రధాని మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి లోక్‌సభ నియోజకవర్గం బరిలోకి దిగేందుకు జిల్లా ప్రాంత రైతులు తరలి వెళ్లారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవిత సిట్టింగ్ ఎంపీగా ఉన్న నేపథ్యంలో భారీగా నామినేషన్లు వేస్తే సమస్య తీవ్రత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుస్తుందనే ఉద్దేశంతో నామినేషన్లు వేశారు. నామినేషన్ల పరిశీలన ఉపసంహరణ తర్వాత 185 మంది అభ్యర్థుల బరిలో ఉండగా అందులో 178 మంది రైతులే కావడం విశేషం.

పది సంవత్సరాల్లో..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి గత జూన్ 1 నాటికి 10 సంవత్సరాలు పూర్తి అయినాయి. రెండుసార్లు పగ్గాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ ఓటమిపాలు కాగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతులను యూనిట్‌గా తీసుకుంటామని చెప్పి మార్గదర్శకాల్లో మాత్రం కుటుంబాన్ని ప్రతిపాదికగా నిర్ధారించడం ప్రభుత్వాన్ని విమర్శలకు గురిచేసింది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాన్ని రెండు లక్షలు మాఫీ చేస్తామని ప్రభుత్వం మాట ఇచ్చింది. ఆ తర్వాత రేషన్ కార్డుతో లింకు చేయడంపై రైతుల్లో ఆందోళన మొదలైంది.

వరంగల్ రైతు డిక్లరేషన్‌లో చేసిన వాగ్దానం ప్రకారం రైతు రుణమాఫీ ప్రక్రియను గత నెల18న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంత్రులతో కలిసి ప్రారంభించారు.

రైతులను మోసం చేస్తే బుద్ధి చెప్తాం..



గత ముఖ్యమంత్రి కేసీఆర్.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలు రైతులను మోసం చేస్తున్నారని, తెలంగాణ ప్రజలు అమాయకులని అనుకుంటున్నారేమో.. రైతులతో పెట్టుకున్న వారికి తగిన బుద్ధి చెప్తాం. ఎటువంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి.

పైడి రాకేష్‌రెడ్డి, ఎమ్మెల్యే, ఆర్మూర్.

రైతులందరికీ ఎలాంటి కొర్రీలు పెట్టవద్దు..



రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసింది. 30-40 శాతం మంది రైతులు రుణమాఫీ కాక అనేక అవస్థలు పడతున్నారు. బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఎందుకు రుణమాఫీ కాలేదని అంటే ఆధార్ కార్డు లింక్ లేదని, రేషన్ కార్డు లేదని, పేరుతో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలి.

పల్లపు వెంకటేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, ఆర్మూరు.

విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- మున్సిపల్ కమిషనర్ మకరంద్
- డ్రైడే ఫ్రైడే పరిశీలన


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మకరంద్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని అర్సపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరంద్ శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటిలో మంచినీరు పాత్రలలో నిల్వ ఉంచొద్దని అన్నారు. డెంగ్యూ వచ్చిన వారి ఇంటిని పరిసరాలను సందర్శించారు. కార్యక్రమంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ సామ్రాట్ యాదవ్, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. నాందేవ్ వాడ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చుడాలన్నారు. అదేవిధంగా సారంగాపూర్‌లో పరిశీలించారు.

ఓపెన్ ప్లేస్ విషయంలో వచ్చిన ఫిర్యాదుకు స్పందించిన కమిషనర్..

నగరపాలక సంస్థ పరిధిలోని 40వ డివిజన్‌లో ఒక ఓపెన్ ప్లేస్ విషయంలో ఫిర్యాదు వచ్చిందని నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరంద్ శుక్రవారం తెలిపారు. అందులో భాగంగానే ఫిర్యాదుని కమిషనర్ స్పందించి టౌన్ ప్లానింగ్ అధికారులు సత్యనారాయణ, అనూప ఇతరులతో కలిసి పరిశీలించి అట్టి ఓపెన్ స్థలం వివరాలను సేకరించారు.

నిబంధనలను ఉల్లంఘించొద్దు

- చలో ఆర్మూర్ నేపథ్యంలో సీపీ ప్రకటన

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిబంధనలను ఉల్లంఘించొద్దని, ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని సీపీ కల్మేశ్వర్ తెలిపారు. రైతులందరికీ రుణమాఫీ కోరుతూ మామిడిపల్లి చౌరస్తాలో నేషనల్ హైవే 44పై తలపెట్టిన రాస్తారోకో చలో ఆర్మూర్ కార్యక్రమానికి అనుమతి లేదని సీపీ కల్మేశ్వర్ శుక్రవారం ఒకక ప్రకటన విడుదల చేశారు. బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి ఇంటి నుంచి ఇద్దరు చొప్పున చలో ఆర్మూర్‌కు తరలిరావాలని బీఆర్ఎస్, బీజేపీ, లెఫ్ట్ పార్టీల నాయకులు పిలుపునిచ్చారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమానికి అనుమతి ఇవ్వడం లేదని స్పష్టం చేశారు. 23 నుంచి 25వ వరకు నిషేధం అమలులో ఉంటుందని పేర్కొన్నారు.

ఎల్ఓసి అందజేత


ఎల్ఓసిని అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ మోర్తాడ్

మండలంలోని పాలెం గ్రామానికి చెందిన బాధితుడికి రూ.2లక్షల ఎల్ఓసిని అందించినట్లు శుక్రవారం తెలిపారు. పాలెం గ్రామానికి చెందిన రాజన్న తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి రూ.2లక్షల ముందస్తుగా అందించటానికి కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడా దుస్తుల వితరణ


క్రీడాకారులకు దుస్తులు అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కలిగోట్ గ్రామంలో జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారిణి ఆర్మూర్ ప్రియాంక జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.7000 విలువ గల క్రీడా దుస్తుల వితరణ చేశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ సువర్ణ, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయుడు యాదగిరి పాల్గొన్నారు.

హెల్త్ క్యాంప్ సక్రమంగా నిర్వహించాలి

- జిల్లా మలేరియా అధికారి తూకరం రాథోడ్


పరిసరాలను పరిశీలిస్తున్న అధికారి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

హెల్త్ క్యాంప్ సక్రమంగా నిర్వహించాలని, జ్వరంతో బాధపడుతున్న వారికి వెంటనే చికిత్స అందజేయాలని జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్ అన్నారు. శుక్రవారం ఇందల్‌వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చాంద్రాయన్‌పల్లి అరోగ్య ఉపకేంద్రంలోని రూప్లానాయక్ తండాను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. రూప్లా నాయక్ తండాలో జ్వరంతో బాధపడుతున్న వారికి చికిత్సను అందజేశారు. అనంతరం గ్రామంలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. తండాలో ఇంటింటికి తిరిగి ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. నీటి నిల్వగల ప్రదేశాలను గుర్తించి గ్రామ కార్యదర్శికి నివేదిక పంపాలని ఆరోగ్య కార్యకర్తలకు ఆదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, ఆరోగ్య కార్యకర్తలు సావిత్రి, ఉదయ, ఆనంద్, ఆశా కార్యకర్తలు అనిత, రేనా, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతను పాటించాలి

మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్


మాట్లాడుతున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్

నవతెలంగాణ-భీంగల్‌రూరల్

పరిశుభ్రతను పాటించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఆయన బడా భీమగల్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇళ్లలో నిలువ నీటిని తొలగించడం యాంటీ లార్వా స్ప్రే, పిచ్చిమొక్కల తొలగింపు, మురికి కాలువల్లో పూడికతీత పనులను పర్యవేక్షించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి వ్యాధుల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ జీ.నర్సయ్య, టెక్నికల్ అసిస్టెంట్ గణేష్, సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
శనివారం | ఆగస్టు 24, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రానికి మినీ స్టేడియం మంజూరు చేయించినందుకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌ను గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గాంధారి గ్రామ అధ్యక్షుడు సంఘని బాబా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గాంధారి మండల కేంద్ర ప్రజలు ముఖ్యంగా యువకులు ఎదురుచూస్తున్న మినీ స్టేడియాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ మంజూరు చేయించడం ఎంతో సంతోషదాయకమని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోహర్ రావు, పరమేష్, ఆకుల లక్ష్మణ్, నీల రవి, బిస గణేష్ తదితరులున్నారు.

విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలి

- డాక్టర్ అర్జున్


విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-పిట్లం

విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆర్‌బిఎస్‌కే వైద్యులు అర్జున్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ చేతులను ఎప్పటికప్పుడు సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు. లేనిపక్షంలో చేతు వేళ్లలో క్రిమికీటకాలు దరిచేరి అనారోగ్యానికి గురిచేస్తాయని తెలిపారు. అందుకుగాను పరిశుభ్రత పాటించినట్లయితే పూర్తి ఆరోగ్యవంతులమవుతామని ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవి సింగ్, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి కింద చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామానికి చెందిన సుమారు 8 మంది అనారోగ్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్‌లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కింద దరఖాస్తులు చేసుకోవడంతో వారికి మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బిల్లా రామ్మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు.

డిగ్రీ కళాశాలలో వరలక్ష్మి వస్త్రాలంకరణ


వస్త్రాలంకరణలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్‌లో మహిళా సాధికారత వారి ఆధ్వర్యంలో శుక్రవారం వరలక్ష్మి వస్త్రాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని నూతన పట్టు వస్త్రాలతో తాము అలంకరించిన దేవతమూర్తులను ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ.. విద్యార్థులు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించుకోవాలని, మన ఆచారాల వెనుక ఉన్న శాస్త్రీయతను కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ రేవతి, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుధ్య పనులు


పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న అధికారి

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని కోమటిపల్లి గ్రామంలో పారిశుధ్య పనులను శుక్రవారం మండల అభివృద్ధి అధికారి నరేష్ పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. మురికి కాల్వలో చెత్తచెదారం పేరుకుపోయిన నీరు నిల్వ ఉండి దోమలు వ్యాపించి ప్రజలు రోగాల బారిన పడతారని మురికి కాలువలో ఉన్నటువంటి చెత్తను వెంటనే తొలగించాలన్నారు. రోడ్డుకిరువైపులా మురికి కాలువలకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఉన్నట్లయితే వాటిని తొలగించాలన్నారు. దోమల మందు పిచికారీ చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ సిబ్బంది ఆశావర్కర్లు ఉన్నారు.

సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా శ్రీకాంత్ గౌడ్


సార్వజనిక్ గణేష్ ఉత్సవకమిటీ

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో జరిగే గణేష్ ఉత్సవాలకు సంబంధించి సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా శ్రీకాంత్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. శుక్రవారం పట్టణంలోని ఏకచక్రేశ్వర శివాలయం ప్రాంగణంలో గ్రామపెద్దలు సమావేశం నిర్వహించి సార్వజనిక్ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. సార్వజనిక్ కమిటీ అధ్యక్షులుగా శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తాడు మహేష్, కోశాధికారిగా గంగుల దేవిదాస్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ కమిటీ అధ్యక్షుడు బాగారెడ్డి, బీర్యార్ బుజ్జి, సింది విజయ్, సత్యం, పిట్ల సత్యం, రాములు యాదవ్, సూర్యప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పెద్దకొడప్‌గల్: మాట్లాడుతున్న పిఆర్టియు మండల అధ్యక్షులు జగదీష్


దోమకొండలో..

సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలి

- ఉద్యోగ, ఉపాధ్యాయుల నిరసన

నవతెలంగాణ-విలేకరుల బృందం

పెద్దకొడప్‌గల్ : నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్టియు మండల అధ్యక్షులు జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండలాధ్యక్షులు జగదీష్ మాట్లాడుతూ.. 2003 నుంచి నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన పెన్షన్ విధానం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, ఈ విధానాన్ని కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే రద్దు చేశాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఎన్నికల హామీలో సిపిఎస్‌ను రద్దు చేస్తామని హామీనిచ్చిందని, కావున వెంటనే సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియు సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దోమకొండ : నూతన పెన్షన్ విధానం సీపీయస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఒపిఎస్‌ను అమలు చేయాలని పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం బ్లాక్ ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో నూతన పెన్షన్ విధానాన్ని తీసుకువచ్చిన ఆగస్టు 23వ రోజున ఉద్యోగుల బ్లాక్ డేగా భావిస్తూ భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలను ధరించి శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ పెన్షన్ విధానం వలన ఉద్యోగులు మరణించిన రిటైర్డ్ అయిన ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదని అన్నారు. వెంటనే ఆ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం బ్లాక్ ప్రధాన కార్యదర్శి ఎన్.శ్రీకాంత్, సిపిఎస్ ఉద్యోగులు శ్రీకాంత్, అంకిత్, స్నేహ, సౌందర్య, వసంత, శ్రీనివాస్, అనిల్, సత్యం పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని వివిధ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగ ఉపాధ్యాయులు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్ రావు, జిల్లా కోశాధికారి చింతల లింగం, ప్రతినిధులు జైపాల్ రెడ్డి, రాజు, రెవెల్లి శ్రీనివాస్, మధు, కృష్ణ, షాకీర్, జాస్మిన్, జీవలత, చాంద్ పాషా, రాజకుమార్, సాయిరెడ్డి, రాజశేఖర్ రావు, ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఆర్‌పి క్యాంప్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం


విద్యార్థినిలకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని ఏఆర్‌పి క్యాంప్ ఉన్నత పాఠశాలలో సూర్య ఆరోగ్య సంస్థ, చత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో సుమారు 120 మంది బాలబాలికలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 మంది బాలబాలికలకు దృష్టిలోపం ఉన్నట్లు వైద్యులు నిరారించారు. వారికి త్వరలోనే కంటి అద్దాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడారు. సూర్య ఆరోగ్య సంస్థ వైద్యులు, ఛత్రపతి యువజన సంఘం సభ్యులు తమ పాఠశాలలో చదువుకుంటున్న బాలబాలికల సౌకర్యం మేరకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, సంస్థ కోఆర్డినేటర్ వినోద్ కుమార్, ఉపాధ్యాయులు గంగారాం, జయ లక్ష్మి, రాజు సంతోష్, స్రవంతి, రాజేశ్వర్, వ్యాయామ ఉపాధ్యాయురాలు సౌజన్య, రాకేష్, రాజు, సతీష్, స్థానిక ఛత్రపతి యువజన సంఘం సభ్యుల తోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వృద్ధాప్య వైద్య శిబిరం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల పరిధిలోని కళ్యాణి గ్రామంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు హెూమియో వైద్య అధికారి శ్వేత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడానికి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధులకు నాణ్యమైన ఉచిత సేవలు అందించడానికి ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో మధుమేహం, రక్తపోటు, మోకాళ్లనొప్పులు, కీళ్ల నొప్పులు, మలబద్ధకం, దగ్గు, దమ్ము తదితర వ్యాధులతో బాధపడే వారికి ఉచితంగా మందులు అందించామని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండే విధంగా అవగాహన కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి ఎంపీఓ ప్రకాష్, డిపిఓ సురేందర్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్, గ్రామపంచాయతీ కార్యదర్శి సుధ, ఫార్మసిస్ట్ స్వరూప, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


వృద్ధులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

బిఎల్‌ఓలతో ప్రత్యేక సమావేశం


మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-రెంజల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎల్ఆర్‌ఎస్, నూతన గృహాలకు మంజూరుపై కార్యదర్శులకు, రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ లిస్ట్ సవరణలపై డిఎల్‌పిఓ మధుకర్, ఇన్చార్జ్ ఎంపీడీవో హెచ్ శ్రీనివాసులు అవగాహన కల్పించారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఎల్ఆర్‌ఎస్‌పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురించి కార్యదర్శులకు సలహాలు సూచనలను ఇచ్చారు. అలాగే గ్రామాలలో ఓటర్ లిస్టులో ఒకే కుటుంబానికి సంబంధించిన పేర్లన్నీ ఒకే దగ్గర వచ్చేలా సవరించాలని బిఎల్‌ఓలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో హెచ్ శ్రీనివాస్, ఎంపీఓ రఫీ హైమద్, ఆర్ఐ రవికుమార్, గ్రామ కార్యదర్శులు, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-భిక్కనూర్

సీజనల్ వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సైక్రియాట్రి కౌన్సిలింగ్ డాక్టర్ రమణ, రాహుల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యేమిమా కళాశాల విద్యార్థులకు సలహాలు, సూచనలు అందజేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే వైద్యాధికారి యేమిమా పట్టణంలో ఉన్న బీసీ హాస్టల్‌ను సందర్శించి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న పిల్లలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల నిర్ధారణ కొరకు టెస్టులు చేశారు. చేతులు శుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వెంకటరమణ, బీసీ హాస్టల్ వార్డెన్ సునీత, ఏఎన్ఎం శ్యామల, సవిత, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక సీమంతం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ అయ్యప్ప సేవ ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక సీమంత కార్యక్రమం నిర్వహించారు. ప్రోగ్రాం చైర్‌పర్సన్ కొత్తపల్లి నవిత, తస్నీరు రాజ్యలక్ష్మి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సాంప్రదాయానుసారంగా చీరలు, పండ్లు అందించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వేమూరి లక్ష్మి మాట్లాడుతూ ప్రతి మహిళకు మాతృత్వం అనేది ఒక వరం లాంటిదని అన్నారు. లయన్స్ క్లబ్ సామూహిక శ్రీమంత కార్యక్రమం చేపట్టడాన్ని ఆమె అభినందించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా గర్భిణీ మహిళలు మానసిక ఆరోగ్యం మరింత ఉత్సాహంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ భారతి, వై.అంజనాదేవి, వెంకటలక్ష్మి, రాజ్యలక్ష్మి, మంజూష అయ్యప్ప సేవ అధ్యక్షులు టీ.సుబ్బారావు, కార్యదర్శి పోశెట్టి, కే.శ్రీకాంత్, రీజియన్ సెక్రటరీ శ్రీనివాస్‌రావు, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు

- బహుమతులు అందజేత

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు పేర్కొన్నారు. విద్యార్థులకు క్విజ్, రంగోలి, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూమాయప్ప, శేఖర్, గంగాధర్, నరేందర్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భయంపల్లి తండాలో కొనసాగుతున్న వైద్య శిబిరం


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని భయంపల్లి, భయంపల్లి తాండలో శుక్రవారం వైద్య శిబిరాలు నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ హిమబిందు తెలిపారు. అందులో భాగంగానే అమూల్య ఆశ్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లింగంపేట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించినట్టు వివరించారు. అందులో భాగంగా వైద్య పరీక్షలు చేసి మందులు అందజేసినట్టు తెలిపారు. వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు సూచించినట్టు చెప్పారు. వైద్య సిబ్బంది సరిత, లక్ష్మణ్, ఆశ వినోద పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులు ఫిజియోథెరపీ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పిట్లం

వికలాంగ విద్యార్థులు ఫిజియోథెరపీ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఫిజియోథెరపిస్ట్ సారిక అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని భవిత సెంటర్లో విద్యనభ్యసిస్తున్న 9 మంది వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు వికలాంగ విద్యార్థులకు ఇంటి వద్ద చిన్న చిన్న వ్యాయామాలను చేయించాలని, వ్యాయామం పట్ల విద్యార్థులకు మక్కువ పెంపొందించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళలో నడకతో పాటు ఆసనాలను నేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ దేవిసింగ్, ప్రత్యేక ఉపాధ్యాయులు కమల్ కిషోర్, గంగాధర్, సిఆర్‌పి హైమద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్‌కు ఘన సన్మానం


ఏఎంసీ డైరెక్టర్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు కారటూరి సత్యనారాయణ బోధన్ ఏఎంసీ డైరెక్టర్‌గా నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరటూరి సత్యనారాయణకు పూల బొకేను అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి సహకారంతో తమకు ఈ పదవి రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తూ రైతుల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని సత్యనారాయణ పేర్కొన్నారు. అనంతరం ఎడపల్లి మండలాధ్యక్షులు పులి శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు బిల్లా రామ్మోహన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లింగం, జెడ్పీ మాజీ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య రావు, కాంగ్రెస్ పార్టీ యువజన జిల్లా ఉపాధ్యక్షులు కొంద్ర సంజీవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తనిఖీలు చేయకుండానే రుణాలు

నవతెలంగాణ-భిక్కనూర్

తనిఖీలు చేయకుండానే బ్యాంకు అధికారులు భారీ మొత్తంలో పంట రుణాలు మంజూరు చేయడంలో ఆంతర్యం ఏంటని బాధితుడు కాచాపూర్ గ్రామానికి చెందిన నితీష్ ఆరోపించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. 2కాచాపూర్ గ్రామానికి చెందిన ఎల్లవ్వ అప్పు నిమిత్తం పట్టా పాస్ పుస్తకాలు గ్రామానికి చెందిన సుదర్శన్ వద్ద తనకా పెట్టి డబ్బులు తీసుకుంది. అప్పు డబ్బులు చెల్లించడానికి 10 గుంటల భూమి విక్రయించగా.. ఎల్లవ్వ వద్దనుంచి 1 ఎకరా 7గుంటల భూమిని సుదర్శన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. దీనికి తోడు అమ్ముకున్న భూమి పైన 6 లక్షల 40 వేల రూపాయలు పంట రుణాలు పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్, బస్వాపూర్ గ్రామంలో ఉన్న సొసైటీలో రుణాలు ఎల్లవ్వ పేరుపైన మంజూరు చేయడం కోసం మెరుపు. 2015వ సంవత్సరంలో 1ఎకరా 7 గుంటల భూమి గ్రామానికి చెందిన సుదర్శన్ రిజిస్ట్రేషన్ చేసుకుంటే 2017వ సంవత్సరంలో పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకులో 1,20,000 రుణాలు, బస్సాపూర్ సొసైటీలో 60 వేల రూపాయల లక్ష్మీ పేరు పైన రుణాలు మంజూరు చేశారు. 2017వ సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు లోను కట్టాలని ఇంటికి రాని బ్యాంక్ అధికారులు 2024 సంవత్సరంలో ఏ విధంగా నోటీసులు ఇస్తారని బాధితులు తెలిపారు. అలాగే బ్యాంక్ అధికారులు, సొసైటీ, కోపరేటివ్ బ్యాంక్ సిబ్బంది 60 సంవత్సరాలు దాటిన వృద్ధుల పేరుపైన 1 ఎకరా భూమికి 1,20,000 ఏ విధంగా మంజూరు చేశారు. వాస్తవానికి ఒక ఎకరా భూమికి బ్యాంకులలో సుమారు 30 వేల నుండి 50,000 వరకు రుణాలు మంజూరు చేస్తారు. కానీ 1 లక్ష 20వేల రూపాయల రుణాలు బ్యాంకు అధికారులు మంజూరు చేయడంలో ఆంతర్యం ఏంటి. ఏ బ్యాంకుకు వెళ్లిన వృద్ధులకు రుణాలు మంజూరు చేసే అవకాశం లేదు. కానీ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రాజకీయ నాయకులు చెప్పిన వారికి ఎంత చెబితే అంత నగదు మంజూరు చేస్తూ చేతివాటం చూపిస్తున్నారు. అని బాధితులు ఆరోపించారు.



10 వేల రూపాయలు రుణం కావాలన్నా సవా లక్ష పత్రాలు, సాక్షులు, షూరిటీలు, దస్తావేజులు, తనకా పెట్టాల్సిన పత్రాలు, ఫీల్డ్ పైకి వచ్చి భూమి, ఈసీ, రెవెన్యూ, పహాని, ఆర్ఓఆర్ పత్రాలు పరిశీలించిన తర్వాత రుణాలు మంజూరు చేసే బ్యాంకు అధికారులు 60 సంవత్సరాలు దాటిన వృద్ధురాలికి లక్ష రూపాయల పైన మంజూరు చేయడం వెనుక బ్యాంకు అధికారులు ఏ పత్రాలు పెట్టుకుని లక్ష రూపాయలు రుణాలు మంజూరు చేశారని, భూమి అమ్మకం జరిగిందా లేదా తనిఖీలు చేయకుండా బ్యాంకు అధికారులు గుడ్డిగా బాధితులకు తెలియకుండా రుణాలు మంజూరు చేయడంతో రుణం కట్టలేని పరిస్థితిలో ఉండి లబోదిబోమంటున్నారు. ఏ పత్రాలు పెట్టుకొని రుణాలు మంజూరు చేశారు చెప్పాలని సదరు బాధితుడు బ్యాంకు అధికారులను ప్రశ్నించగా పత్రాలు ఏమీ లేవని, పరిశీలించడానికి నెల రోజుల సమయం పడుతుందని దాట వేస్తున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని న్యాల్కల్ గ్రామంలో శుక్రవారం గిరిజ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ స్పెషల్ ఆఫీసర్, తహసిల్దార్ రామేశ్వర్ హాజరయ్యారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ సతీష్ రావు, పంచాయతి సెక్రటరీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



టవేరా వాహనం బోల్తా

ఒకరి మృతి

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని అబ్బాపూర్ (ఎం) వద్ద గురువారం రాత్రి టవేరా వాహనం బోల్తాపడడంతో మహమ్మద్ పైసల్ (26) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై వినయ్ కుమార్ శుక్రవారం తెలిపారు. నిర్మల్ జిల్లా భైంసా గ్రామానికి చెందిన పైసల్ మరో ఐదుగురు టవేరా వాహనంపై బోధన్ లో జరిగే సందల్ ఉర్సు ఉత్సవానికి వెళుతుండగా బుధవారం రాత్రి ఓ ద్విచక్ర వాహనాన్ని అదుపు తప్పించబోయి ప్రమాదవశాత్తు బోల్తాపడడంతో పైసల్ అక్కడికక్కడే మృతి చెందగా మరో ఐదుగురికి స్వల్ప గాయాలు కాగా చికిత్స నిమిత్తం వారిని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. తమ్ముడు మహమ్మద్ సోహెల్ ఫిర్యాదు మేర కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని కాంతి హైస్కూల్‌లో శుక్రవారం అగ్ని ప్రమాద భద్రతపై అవగాహన కార్యక్రమం అగ్నిమాపక కేంద్రం వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ స్టేషన్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. అగ్ని ప్రమాద సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి అధిక ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎలా కాపాడవచ్చునో చిట్కాలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ యువతకు ఈ సూచనలు చిట్కాలు ఇవ్వడం ద్వారా వారిని అగ్ని ప్రమాదాలను ఎదుర్కొనేందుకు సమాయత్తుల్ని చేయడమే కాకుండా అధిక నష్టాలు వాటిల్లకుండా తోటి వారికి సహాయపడేందుకు వారిని సంసిద్ధులను చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ ఆఫీసర్ సురేష్, కానిస్టేబుల్స్ రాము, రాజ్ కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు విజయ్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న అమృతలత

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో 13వ నిజామాబాద్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్-2024 పోటీలు జిల్లా కేంద్రంలోని ఉమామహేశ్వరీ ఫంక్షన్‌హాల్లో ఆగస్టు 22 గురువారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన సాధకులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వయోపరిమితుల వారిగా నిర్వహించిన ఈ పోటీల్లో విజయ్ హైస్కూల్లో చదువుతున్న 8 నుండి 10 సంవత్సరాల బాలుర విభాగంలో ధనుష్మిత మొదటిస్థానం, ఎస్.కార్తీక్ రెండవస్థానం, బి. స్నేహిత్ మూడవ స్థానం, వరుణ్ ఐదవస్థానంలో నిలిచారు. 10-12 సంవత్సరాల విభాగంలో బి. సాయితేజ రెండవస్థానం, 8-10 సంవత్సరాల బాలికల విభాగంలో గ్లాడిస్ మొదటిస్థానం, ఆర్.రిష 4వ స్థానం, 12-14 సంవత్సరాల విభాగంలో స్పేన్ మొదటిస్థానం, పి.చిత్ర రెండవస్థానం, 14-16 సంవత్సరాల విభాగంలో ఉమైజా అస్టీన్ రెండవస్థానంలో నిలిచారు. వీరు ఈ నెలాఖరున రంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా యోగా సాధకులు వివిధ స్థానాల్లో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకురాలు డా. అమృతలత ప్రత్యేకంగా అభినందించారు.

చిన్నారి కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-కంఠేశ్వర్

రెండు రోజుల క్రితం నిజామాబాద్ నగరంలో గల ఆనంద్ నగర్ ప్రాంతంలో కాలువలో పడి రెండేళ్ల చిన్నారి అనన్య మృతి చెందిన విషయం తెలుసుకున్న నిజామాబాద్ అర్బన్ మాజీ శాసన సభ్యులు బిగాల గణేష్‌గుప్త ఆదేశాల మేరకు శుక్రవారం నగర సీనియర్ నాయకుల బృందం బాధిత చిన్నారి అనన్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలు చిన్నారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. బాధితులకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా కూడా ఆర్థిక సాయం అందే విధంగా అన్ని విధాల కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్యే మాటగా వారికి ధైర్యం చెప్పి 10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు సిర్ప రాజు, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సూదాం రవి చందర్, సత్యప్రకాష్, ఎనగందుల మురళి, విక్రమ్ గౌడ్, కార్పొరేటర్, జగత్ రెడ్డి పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలి

- సిపిఐ (ఎంల్) మాస్ లైన్



నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అర్హులకు పంపిణీ చేయాలని సిపిఐ (ఎంల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి . రామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కెసిఆర్ ప్రభుత్వం ఏ పథకాలను కూడా సంపూర్ణంగా పూర్తి చేయలేదని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రకటించి స్థలం కేటాయించి నిధులు కేటాయించి నిర్మించి కూడా పేదలకు అందించలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కెసిఆర్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొని డబుల్ బెడ్ రూమ్ లను పేదలకు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహించాలన్నారు. అందుకే ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపారన్నారు. నివాసానికి ఉపయోగకరంగా ఉన్న డబ్బులు బెడ్ రూములను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో అర్హులకు వెంటనే పంపిణీ చేసి పేదవారి ఇంటికల నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చేస్తే నివాసానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను పేదల ఆక్రమిస్తారని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ర్ . రమేష్, మండల నాయకులు ఈ . రమేష్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3పై ప్రదర్శనలు



ధర్పల్లిలో..



నిజామాబాద్‌రూరల్‌లో...

నవతెలంగాణ- నిజామాబాద్ రూరల్

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూపన్‌పల్లిలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు చంద్రయాన్-3 విక్రం లాండర్ ప్రయోగ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం చూపిస్తూ అవగాహన కల్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శకుంతలా దేవి, శ్యామల, మంజులత, జయ సాగర్, కృష్ణారెడ్డి, లక్ష్మణ్, దేవన్న, అంజయ్య పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

ధర్పల్లి :మండలకేంద్రములోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ప్రథమ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు అనేక మోడల్స్ ను తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులలో శాస్త్రీయ,అంతరిక్ష ఆసక్తి పెంచుటకు రకరకాల గోడపత్రికలు తయారు చేయించారు మరియు క్విజ్ పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్ర సాహెబ్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెరిగితే విద్యా వాలింటర్‌ను కేటాయించేందుకు ప్రయత్నిస్తాం

- ఎంఈఓ ఆంధ్రయ్య
- బడి నిండా సరస్వతీ పుత్రులే కథనానికి స్పందన



బడి నిండా సరస్వతీ పుత్రులే

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని నాగేంద్ర నగర్ ప్రాథమిక పాఠశాలలో చదవుచున్న విద్యార్థులకు ప్రతిభ ఉన్నా ఒకే ఉపాధ్యాయుడు ఉడడంతో తల్లిదండ్రులు విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారని ఈనెల 17న "బడి నిండా సరస్వతీ పుత్రులే"అనే కథనాన్ని నవతెలంగాణ ప్రచురించింది. దీతో ఎంఈఓ ఆంధ్రయ్య స్పందించి, సమస్యను డీఈఓ దుర్గా ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో డీఈఓ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగితే విద్యావాలింటర్(వి.వి)ని కేటాయించడానికి ప్రయత్నిద్దాం అన్నారని తెలిపారు. మండలంలో ఉన్న ఏకోపాధ్యాయ పాఠశాలలకు వచ్చే డీఎస్సిలో ఉపాధ్యాయుల పోస్టులు కచ్చితంగా కేటాయించ బడుతాయని, ఏకోపాధ్యాయ పాఠశాలల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు.

వారంరోజుల్లో వందశాతం రుణమాఫీ

- రైతులకు ఆదుకునేది కాంగ్రెస్ పార్టీయే
- కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికి 18వేలకోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని, మరో వారం రోజుల్లో అందరికి రుణమాఫీ పూర్తి కానుందని ఇక బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల్లారా రాజీనామాలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 31వందల కోట్ల రూపాయలు బ్యాంకుల్లో రుణమాఫీ జమచేసిందన్నారు. అందులో ఇప్పటికే 18 వందల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ జరిగిందని అన్నారు. మిలిన రైతులకు వారి వారి చిరునామా తదితర వివరాలు సరిగ్గా లేని కారణంగా రుణమాఫీ జరగలేదని అన్నారు. రైతులందరికీ రుణమాఫీ అయ్యేలా మండలాల వారీగా అధికారులు రైతుల నుండి వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. సాంకేతిక లోపాలను సరిదిద్ది రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ మరో వారం రోజుల్లో పూర్తి కానుందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకుల కళ్ళ బొల్లి మాటలు నమ్మి ఇబ్బందులు పడవద్దని హితవు పలికారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నారని అన్నారు. 9 తొమ్మిది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ రైతులకు రుణమాఫీ చేస్తామని అబద్దాలు చెప్పి మోసం చేసిందని, ఇప్పుడు ఏమొఖం పెట్టుకొని రైతులగురించి మాట్లాడుతున్నారని తెలిపారు. రుణమాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదని రైతులు ఇబ్బందులు పడవద్దని అన్నారు. అధికారులు వివరాలు సరి చేస్తారని, అందరికి రెండు లక్షలు రుణమాఫీ అవుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో నిజామాబాద్ మండల మాజీ జెడ్పిటిసి మోహన్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, సొసైటీ చైర్మన్ చెలిమెల మల్లికార్జున్, మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమెల శ్రీనివాస్, పోత రాజు, గంగానర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముప్పగంగారెడ్డి

మొహమ్మద్ ప్రవక్త, కుటుంబంపై

అనుచిత వ్యాఖ్యలను చేస్తే సహించబోం

- నాసిక్ రామగిరి మహారాజ్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మొహమ్మద్ ప్రవక్త కుటుంబంపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించబోమని, నాసిక్ రామగిరి మహారాజ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం ముస్లిం సోదరులు డిచ్ పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె మల్లేష్, ఎస్‌హెచ్ఓ షరీఫ్ లకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు మాట్లాడుతూ మహారాష్ట్రంలోని నాసిక్‌లో ఉన్న రామ్ గిరి మహారాజ్ అనే పూజారి ముస్లింలకు ప్రియమైన ప్రవక్త మహమ్మద్ ప్రవక్త, వారి కుటుంబం గురించి చేసిన అవమానకర, తప్పుడు వాఖ్యలు ముస్లిం మైనారిటీల మనస్సులను గాయపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. అలాంటి వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, మున్ముందు ఇలాంటి సమస్యలు తలెత్తితే సహించబోమని అన్నారు. వెంటనే రామగిరి మహారాజ్‌ను అరెస్టు చేసి చట్టారిత్యా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఆయన మాట్లాడే తీరు పద్ధతులు మార్చుకొని దేశంలో ఉన్న వారంతా కలిసిమెలిసి ఉండే విధంగా చూసే మహారాజ్ లే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకర మన్నారు. ఆయన మాటల్లోనే అశాంతి స్పష్టంగా కనబడుతుందని వారన్నారు.అంతకు ముందు మండల కేంద్రంలో ముస్లింలు నిరసన తెలిపారు.



నిరసన తెలుపుతున్న ముస్లింలు

మోడీ టొయోటా కార్ల షోరూమ్‌ను ప్రారంభించిన సీఈఓ

నవతెలంగాణ-కామారెడ్డి

మోడీ టొయోటా కార్ల షోరూమ్‌ను సీఈఓ సురేష్ సుందరం, జనరల్ మేనేజర్ సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత రాజంపేట్ గ్రామ శివారులో నూతనంగా మోడీ టోయోటా టీ స్పర్ష్ కార్ల షోరూమ్ ప్రారంభించిన అనంతరం సీఈవో సురేష్ సుందరం, జనరల్ మేనేజర్ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. చిన్న కస్టమర్ల నుంచి పెద్ద కస్టమర్ల వరకు ఒకే రకమైన సర్వీసులను అందించడమే మొదటి ప్రాధాన్యత అన్నారు. కార్యక్రమంలో మోడీ టయోటా ఎండి నిహార్ మోడీ, ఎస్బీఐ డిప్యూటీ మేనేజర్ స్వర్ణలత, ఏఎస్ఎం డేవిడ్ రాజు, షోరూం ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సంజీవ్, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

పర్వతారోహకుడికి ఘన స్వాగతం



పర్వతారోహకుడిని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ- నవిపేట్

మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన ఆర్మూర్ మారుతి ఈ నేల 17 వ తేదిన రష్యా ఖండంలోని ఎత్తైన ఎల్బ్రస్ పర్వతాన్ని అదిరోహించి శుక్రవారం స్వగ్రమం నాళేశ్వర్ కు విచ్చేసినా సందర్భంగా మారుతికి బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు, ఉపాధ్యాయులు,వివేకనంద యువ విభాగ్ , ప్రభుత్వ పాఠశాల విద్యర్థులు బ్యాండ్ బాజలతో స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా పర్వతాన్ని ఆధిరోహించిన మారుతి మట్లాడుతూ గత సంవత్సరం కిలిమాంజిరో పర్వతాన్ని ఆదిరోహించడంతో పాటు ఈ నెలలో రష్యాలోని ఎత్తైన ఎల్బ్రస్ పర్వతాన్ని ఆదిరోహించడం జరిగిందన్నారు. నా లక్ష్యం ఎవరెస్ట్ శిఖరం అధిరోహించడమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో ఉంటే అనుకున్నది సాదించవచ్చని అన్నారు. కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు, ఉపాధ్యాయులు, గ్రామాభజవృద్ధి కమిటి సభ్యులు సురేష్, మోహన్, వివేకనంద యువ విభాగ్ సభ్యులు శేఖర్, రఘు, రాకేష్, ఉదయ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ సలహాదారుని కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు

నవతెలంగాణ-రామారెడ్డి

వ్యవసాయశాఖ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా అర్హులైన రైతులందరికీ త్వరలో రుణమాఫీ అందేలా కృషి చేయాలని సూచించగా, సాంకేతిక కారణాల వల్ల అర్హులై రుణమాఫీ కానీ రైతులకు, చర్చించి త్వరలో రుణమాఫీ చేస్తామని ఆయన వెల్లడించినట్లు మహేందర్‌రెడ్డి తెలిపారు. పంట బీమా, రైతుబీమాపై చర్చించినట్లు తెలిపారు.

రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-ముప్కాల్

రైతుల రుణమాఫీ రూ.2 లక్షల అమలు విషయంలో శుక్రవారం నాగంపేట్ గ్రామంలో ఏఈవో ప్రవీణ్ రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. రైతులకు ఉన్న అపోహలను తొలగిస్తూ సూచనలు చేశారు.. రైతులకు రుణమాఫీ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న తమ దృష్టికి తేవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, శ్రీకాంత్, చింటూ రైతులు భూమన్న, రాజేశ్వర్, సాయన్న పాల్గొన్నారు.

పాత పెన్షన్ అమలు చేయాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-ధర్పల్లి

ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు పాత పెన్షన్ వర్తింపు చేయాలని కోరుతూ పీఆర్టీయూ ధర్పల్లి శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మండల తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. 2014 లో ఆగస్ట్ 23 న వెలువడిన జీవో నెం. 28 ద్వారా అమానవీయమైన , ఉద్యోగ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన కాంట్రిబ్యూషన్ పెన్షన్ పథకం లోకి నెట్టివేయబడ్డారన్నారు. కార్యక్రమంలో ధర్పల్లి మండల పీఆర్టీయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్ రాజారెడ్డి, సతీశ్ కుమార్, నాయకులు సత్యనారాయణ, ప్రసన్నకుమార్, స్నేహలత, గజ్జి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్ , రవిరాజ్ , పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా అడుగులు

నవతెలంగాణ-లింగంపేట్

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు అన్నారు. ఎల్లారెడ్డి పెద్దచెరువు అభివృద్ధి, దానిని మినీ ట్యాంక్ బండ్‌గా మార్చడం, పిల్లల కోసం ఉద్యానవనాన్ని నిర్మించడం, ఎల్లారెడ్డి ప్రజల కోసం ఆ ఉద్యానవనంలో రోజువారీ వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేయడంపై ఆర్కిటెక్ట్‌తో మదన్ మోహన్‌రావు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఆర్కిటెక్ట్ నివేదికలను తయారుచేసి, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు స్పష్టమైన ప్రణాళికలను వివరించారు. మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ ద్వారా ఎల్లారెడ్డి రూపురేఖలు మారుతాయని ఆయన అన్నారు.

ఎస్ఐకి సన్మానం

నవతెలంగాణ-ముప్కాల్

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ వి.రజినీకాంత్ ను శుక్రవారం పలువురు ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కలిసిన వారిలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల నర్సయ్య, బద్దం నర్సారెడ్డి, ఏలేటి రాములు, శ్రీనివాస్, సిద్ధ రమేష్ తదితరులు ఉన్నారు.

బదిలీ అయిన ఏఎస్సైని సన్మానించిన ఎస్ఐ


ఏఎస్ఐని సన్మానిస్తున్న ఎస్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ పోలీస్‌స్టేషన్లో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఏఎస్ఐ లచ్చిరాం బదిలీ కావడంతో అతన్ని శుక్రవారం ఎస్ఐ మల్లారెడ్డి సిబ్బంది శాలువాతో సత్కరించారు. నాగిరెడ్డిపేట్ ఏ ఎస్సైగా పనిచేసిన లచ్చిరాం బదిలీపై రామారెడ్డి పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయినట్టు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో హాస్టల్ విద్యార్థులకు ఇబ్బందులు


విద్యార్థులకు నీటిని అందిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ వెనుకబడిన బాలికల వసతి గృహంలో గత 2రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అల్లం శ్రీను విషయం తెలుసుకొని వెంటనే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వాటర్ ట్యాంకర్ తెప్పించి నీరు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తక్షణమే నీటి సరఫరా యథావిధిగా చేయడానికి మరమ్మతులు చేయిస్తామని హామీ ఇవ్వడంతో హాస్టల్ వార్డెన్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్ఆర్ఎస్‌లో అక్రమాలకు తావివ్వొద్దు

- ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్


అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

ఎల్ఆర్ఎస్‌లో అక్రమాలకు తావివ్వొద్దని రెవెన్యూ, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలో ఎల్ఆర్ఎస్‌కు సంబంధించిన భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో విలువైన భూములు ఉన్నాయని, లేఅవుట్‌ల క్రమబద్ధీకరణ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు లబ్ది చేకూర్చే ఎల్ఆర్ఎస్ ప్రక్రియను స్పీడప్ చేయాలని అధికారులకు సూచించారు. నిబంధనల ప్రకారమే భూముల క్రమబద్ధీకరణ జరగాలన్నారు. దళారుల ప్రమేయం లేకుండా, సాధారణ ప్రజానీకానికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లీనరీ బృందాలతో వెళ్లి పూర్తిస్థాయిలో విచారణ జరపాలన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ప్రభుత్వ భూములు, చెరువులు, కాల్వలు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. వీరి వెంట బాన్సువాడ తహశీల్దార్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మున్సిపల్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజాంసాగర్

మహ్మద్‌నగర్ మండల కేంద్రంలో రెండు కోట్ల వ్యయంతో నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్ నిర్మాణానికి జుక్కల్ ఎంఎల్ఏ తోట లక్ష్మీ కాంతారావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతనంగా మంజూరైన మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో మహమ్మద్‌నగర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నిజాంసాగర్ మండల అధ్యక్షులు మల్లికార్జున్, యూత్ అధ్యక్షులు మల్లయ్యగారి ఆకాష్, విద్యుత్ అధికారులు డిఈ గంగాధర్, ఏడిఈ బాలాజీ, ఏఈ లక్ష్మణ్, నాయకులు పండరి తదితరులు పాల్గొన్నారు.

'ఓపెన్' సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించాలి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

గత ఏప్రిల్/మే 2024లో ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు రాసి ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలపై ఫీజును వెంటనే చెల్లించాలని జడ్పీహెచ్ఎస్ పెద్దకొడప్‌గల్ ఓపెన్ ఐడీ హెటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ బి.కిషోర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫీజు అపరాధ రుసుము లేకుండా 20 నుంచి 30వ తేదీవరకు చెల్లించాలని, అపరాధ రుసుము ఈ నెల 31 నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు వెళ్లించవచ్చని పేర్కొన్నారు. ఈ సప్లిమెంటరీ పరీక్షలు వచ్చే అక్టోబర్ మొదటి వారంలో ఉంటాయని తెలిపారు. కావున ఫెయిల్ అయిన విదార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మిగతా వివరాలకు పాఠశాల పనివేళల్లో 9866343898 నెంబర్‌ను వెంటనే సంప్రదించాలని కోరారు.

నెల రోజులైనా తెరుచుకోని పోస్టాఫీస్



తాళం వేసి ఉన్న పోస్టాఫీస్

నవతెలంగాణ-రామారెడ్డి

నెల రోజులు అవుతున్నా పోస్టాఫీస్ తెరుచుకోకపోవడంతో గ్రామస్తులు పోస్టల్ సేవలకు దూరమై ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండలంలోని పోసానిపేట గ్రామ పోస్ట్‌మెన్ సంపత్ వ్యక్తిగత కారణాలతో దాదాపు గత నెలరోజుల పైబడి నుంచి కార్యాలయాన్ని తెరవకపోవడంతో, వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడంతో పోస్ట్ ఆఫీస్ సేవలు నిలిచిపోయాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోస్టల్ అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో పోస్టల్ కార్యాలయాన్ని తెరిపించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని రామారెడ్డి ఎస్‌పిఎం గణేష్ కుమార్ దృష్టికి నవతెలంగాణ తీసుకెళ్లగా వెంటనే ఉప్పల్వాయి పోస్ట్‌మెన్‌ను నేటి నుండి తాత్కాలిక బాధ్యతలను అప్పగిస్తున్నట్లు తెలిపారు. త్వరలో పోస్ట్ ఆఫీస్‌లో ఉన్నతాధికారులు తనిఖీ నిర్వహించనున్నట్లు తెలిపారు.

జీవదాన్ యాజమాన్యంపై ఆగ్రహం

- కంపుకొడుతున్న టాయిలెట్స్‌పై చైర్‌పర్సన్ ఆగ్రహం
- పాఠశాలలో రిజిస్టర్స్, ఇతర తనిఖీలకు అడ్డుపడ్డ నిర్వాహకులు


జీవదాన్ స్కూల్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి రోడ్డులో గల జీవదాన్ హైస్కూల్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుజాత, సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం జీవదాన్ పాఠశాలకు అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీలకు చైర్‌పర్సన్ వెళ్లిన సమయంలో పలు విషయాలు బహిర్గతం కావడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ, కమిషనర్ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవదాన్ పాఠశాలలో ఉపాధ్యాయుల, సిబ్బందికి సంబంధించిన బాత్ రూమ్స్, టాయిలెట్స్ సక్రమంగా ఉండగా విద్యార్థులకు సంబంధించిన టాయిలెట్స్ మురికి కూపంగా, దుర్గంధంగా ఉండటంపై మున్సిపల్ చైర్‌పర్సన్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టాయిలెట్స్ ఇలాగే ఉంచుతారా? అంటూ అసహనం వ్యక్తం చేసి వెంటనే బాత్ రూమ్స్, టాయిలెట్స్ క్లినింగ్ చేయించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులకనుగుణంగా టాయిలెట్స్ లేకపోవడంపై ప్రశ్నించారు. విద్యార్థినిలకు సౌకర్యాలు లేకపోవడం తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫీజులు వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. పాఠశాలకూ రికార్డ్స్, రిజిస్టర్, విద్యార్థుల సంఖ్యలకు సంబంధించిన రికార్డ్స్ చూయించాలని ప్రిన్సిపాల్‌ను కోరగా చూయించకపోగా నిర్లక్ష్య సమాధానాలు చెప్పడంపై ఈ విషయమై విద్యాశాఖ అధికారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. పాఠశాలలో జరుగుతున్న అక్రమాలు, మౌలిక వసతుల సమస్యలపై విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యపు సమాధానాలు చెప్తున్న యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫోన్‌లో మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ ఫిర్యాదు చేశారు. ఈ పాఠశాలలో తమ పిల్లలను చదివిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పాఠశాలలో వసతులపై తెల్సుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, ఎంఈఓ ఎల్లయ్య, అగ్నిమాపక అధికారి సుధాకర్, మున్సిపల్ కమిషనర్ సుజాత, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంతోనే సీజనల్ వ్యాధులు దూరం

- ప్రత్యేక అధికారి రాజేశ్వర్

నవతెలంగాణ-రామారెడ్డి

గ్రామాల్లో ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులను దూరం చేయవచ్చని మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మద్దికుంటలో ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, అంగన్వాడీ కేంద్రం, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించి, కుండల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ శాలువాతో సన్మానించి, స్వామివారి జ్ఞాపికతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో తిరుపతిరెడ్డి, ఏపిఓ ధర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అరవింద్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ చిన్నస్వామి, ఉపాధ్యాయులు, ఆలయకమిటీ, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతరిక్ష దినోత్సవం



అంతరిక్ష దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి(మర్కల్)లో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.శోభారాణి ఆధ్వర్యంలో మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భౌతిక శాస్త్ర విభాగ అధ్యాపకులు ఎస్.కృష్ణవేణి, జోనిస్‌లు నిర్వహించి, ఖగోళ శాస్త్ర, ఆస్ట్రోనాట్‌ల గొప్పతనం గురించి వివరించారు. చంద్రయాన్-3ని చంద్రుని ఉపరితలంపైన విజయవంతంగా ప్రయోగించినందుకు గౌరవసూచకంగా జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఆగస్టు 23న జరుపుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రసంగాలు, చార్ట్ ప్రదర్శనలు ఇచ్చారు. వీడియోలు చంద్రయాన్-3కి సంబంధించినవి, ఇండియన్ ఆస్ట్రోనాట్‌లకు సంబంధించినవి ప్రదర్శించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రావణి, అకాడమిక్ కోఆర్డినేటర్ కె.వనజ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.ఉజ్మాసుల్తానా, ఎగ్జామ్ బ్రాంచ్ కోఆర్డినేటర్ సోని మధులత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యం ఎంచుకోవాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానసిక ఆరోగ్య కార్యక్రమంపై అవగాహన, బీబీపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు భానుప్రియ, మానసిక వైద్య నిపుణులు వైద్యులు జి.రమణ ఆధ్వర్యంలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహనా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వైద్యులు రమణ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలని ఉద్యేశంతో వైద్య ఆరోగ్య శాఖ, ఇంటర్మీడియట్ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై, మానసిక దృఢత్వం కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని, తక్కువ మార్కులు వస్తున్నాయని, సమాజంలో అవహేళనకు గురవుతున్నామని, గుర్తింపుకు నోచుకోవడం లేదని క్షణికావేశాలకు లోనై ఆత్మహత్యలు చేసుకోవద్దని భవిష్యత్తులో చాలా రకాల అవకాశాలుంటాయని అందుకు తగువిధంగా మానసిక పరిపక్వతతో విద్యార్థులు దృఢత్వాన్ని ఏర్పర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ముందుకు వెళ్లాలని అందుకు నిర్దిష్ట ప్రణాళిక పాటించాలని అన్నారు. యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దని మొబైల్ ఫోన్ వినియోగం ఎక్కువగా చేయకూడదని, అవసరమైనంత మేరకు మాత్రమే మొబైల్ వాడకం జరపాలని కానీ వాటికి బానిస కావొద్దని అన్నారు. ఈ యుక్త వయస్సులో ప్రేమలకు సైతం తావివ్వొద్దని అవి ఆకర్షణ మాత్రమేనని, ఈ వయస్సులో వచ్చే కొద్దిపాటి ఆలోచనలు మాత్రమేనని, ఆ ఆలోచనలను పక్కకు పెడుతూ చదువుపై దృష్టి పెట్టి లక్ష్యానికి చేరువ కావాలని అన్నారు.

తల్లిదండ్రులు, అధ్యాపకులు చెప్పిన మాటలను వినాలని అందుకనుగుణంగా చదువుపై దృష్టి పెట్టి మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ భీమ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది జ్యోతి, ప్రభావతి, అధ్యాపకులు శేషారావు, వసంత్, రాజు, గంగాధర్, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డీఈఓకు రాఖీ కట్టిన కస్తూర్బా విద్యార్థినీలు


డీఈవోకు రాఖీ కడుతున్న విద్యార్థులు

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సత్యశీల డిఈఓను శాలువాతో ఘనంగా సత్కరించారు. కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినిలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రకాల సౌకర్యాలు సక్రమంగా అందించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. డిఈవో వెంట మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహంలో వైద్య శిబిరం


విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పట్టణ కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహంలో ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించినట్లు హాస్టల్ వార్డెన్ శారద తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ శిబిరంలో 60 మంది విద్యార్థినులకు సాధారణ వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారని, అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అంకుష్, ఏఎన్ఎం ఇందిరా, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీఐ

నవతెలంగాణ-బోధన్

విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని బోధన్ పట్టణ సీఐ వీరయ్య అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ సేవా ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు వాహనాలపై వెళ్తున్న సందర్భంగా హెల్మెట్ ఉపయోగించేలా వారికి చెప్పాలని సూచించారు. అలాగే రోడ్డుపై నడుస్తున్న క్రమంలో నిబంధనలు పాటించాలన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలను గుర్తుచేస్తూ ప్రసంగించిన విద్యార్థినికి మెడల్ బహుకరించారు. హెచ్ఎం బాలచంద్రం, లయన్స్ క్లబ్ ప్రతినిధులు బాలగంగాధర్, ఆదినారాయణ, పాపయ్య, ఉపాధ్యాయులు నగేష్ బాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

- ప్రత్యేక అధికారి దయానంద్

నవతెలంగాణ-నసురుల్లాబాద్

అంగన్‌వాడీలో చదువుకునే విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని నసురుల్లాబాద్ మండల ప్రత్యేక అధికారి దయానంద్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని లింగంపల్లి తండాలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే అంగన్వాడీ రికార్డులను పరిశీలించారు. అనంతరం అదే గ్రామంలో లింగంపల్లి తాండ గ్రామపంచాయతీని పరిశీలించారు. అనంతరం పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనుప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట ఎంపీఓ సూర్యకాంత్ తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు


కాంగ్రెస్‌లో చేరుతున్న పలువురు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలం లోని శివాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జైమల్లార్ అద్కర్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్‌రావు, అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉత్తంరావు జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపులో కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో చేరినవారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పార్టీలోకి వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. అనంతరం జై మల్లార్ పట్కర్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్‌రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు నాయకుడని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడంతో రైతులు సంతోషంగా ఉన్నారని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఈనెల 20న మండల కేంద్రంలో గల ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి చొరబడి కంప్యూటర్‌కు సంబంధించిన పరికరాలు, హాస్పిటల్ లోపల పార్క్ చేసిన ఒక బైక్‌ను దొంగలించారని హాస్పిటల్ సిబ్బంది మమ్మాయి రమేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోగా పరిశోధనలో భాగంగా అనుమానితులను విచారించగా గాంధారి మండలంలోని గుర్జాల్ గ్రామానికి చెందిన ములుగు గణేష్ గన్ని అనే పాతనేరస్థుడుని పట్టుకొని విచారించారు. అతను చేసిన నేరాన్ని ఒప్పుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో దొంగతనం చేసిన ద్విచక్ర వాహనాన్ని, కంప్యూటర్ పరికరాలైన సీపీయూ, యూపీఎస్, మౌస్, కీబోర్డును గణేష్ వద్ద స్వాధీనం చేసుకొని, నేరస్తుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. కాగా నేరస్తుడైన గణేష్ పైన గతంలో గాంధారి మండలంలో గుడిమెట్ మహాదేవస్వామి గుడిలో దొంగతనం కేసు, వివిధ ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడిగా ఉన్నాడని గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం బాధితులకు అందించే సీఎం ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోధన్, సాలూరా ఉమ్మడి మండలాలకు చెందిన లబ్ధిదారులకు వారు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బోధన్ నియోజకవర్గానికి సంబంధించి కోటి 19 లక్షల, 53 వేల 500ల సీఎం ఆర్థికసహాయం చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంగాశంకర్, నాగేశ్వరరావు, మంధర్న రవి, అల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మండల పరిధిలోని శబ్దల్‌పూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టికను, రికార్డులను తనిఖీ చేసిన అనంతరం పాఠశాల పరిసరాలను, గ్రామ వీధులను పరిశీలించి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని సూచించారు. పారిశుధ్యం పట్ల స్థానికులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ అధికారి, ఆశావర్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుంచి ఎల్లారెడ్డికి చేరుకొని మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రామరాజుకు ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేయించాలని సూచించారు.


బిజినెస్

హ్యుందాయ్ నుంచి అల్కజార్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్

న్యూఢిల్లీ : హ్యుందాయ్ మోటార్ ఇండియా అల్కజార్‌లో సరికొత్త ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను సెప్టెంబర్ 9న విడుదల చేయనున్నట్టు తెలిపింది. 1.5 టర్బో జీడీఐ పెట్రోల్, 1.5 యూ2 సీఆర్‌డీఐ డీజిల్ ఇంజిన్ వేరియంట్లలో అల్కజార్ ఫేస్‌లిఫ్ట్ లభించనుందని తెలిపింది. ఈ ఇంజిన్ గరిష్టంగా 158 బిహెచ్‌పీ విద్యుత్, 253 ఎన్‌ఎం టార్క్ వెలువరిస్తుందని పేర్కొంది. ఈ వాహనానికి ముందస్తు బుకింగ్‌లను స్వీకరిస్తున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది. రూ.25,000 చెల్లించి కొనుగోలుదార్లు కొత్త అల్కజార్‌ను బుక్ చేసుకోవచ్చని పేర్కొంది.

తప్పు పట్టకుండా ఉక్కుకు లోహపు పూత

మార్కెట్‌లోకి ఏఎం, ఎన్ఎస్ ఆప్టిగల్



హైదరాబాద్ : ప్రముఖ ఉక్కు తయారీదారులైన ఆర్సెలార్ మిట్టల్ (ఎఎం), నిప్పన్ స్టీల్ (ఎన్ఎస్) సంస్థలు సంయుక్తగా కలర్ కోటెడ్ స్టీల్ బ్రాండ్ 'ఆప్టిగల్'ను ఆవిష్కరించాయి. జింక్, అల్యూమినియం, మెగ్నీషియం లోహ పూతతో దీన్ని అందుబాటులోకి తెచ్చినట్టు పేర్కొన్నాయి. ఈ హై-ఎండ్ వాల్యూ యాడెడ్ స్టీల్ 'ఆప్టిగల్' - ఆర్సెలర్ మిట్టల్ యూరోప్ పేటెంట్ బ్రాండ్ అని తెలిపాయి. దేశంలో తొలిసారి ఎఎం, ఎన్ఎస్ ఇండియా ద్వారా పంపిణీ చేయబోతున్నట్లు ఆ సంస్థ సీఈఓ దిలీప్ ఊమెన్ తెలిపారు. మేక్ ఇన్ ఇండియా నినాదానికి అనుగుణంగా దీనిని తీర్చిదిద్దామన్నారు.

హైదరాబాద్ కనెక్ట్ నిర్వహించిన పేఓనీర్

హైదరాబాద్ : ఫైనాన్షియల్ టెక్నాలజీ కంపెనీ పేఓనీర్ తన ఐదో పేఓనీర్ వీఐపీ కనెక్ట్‌ను హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించింది. ప్రపంచంలోని చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థలు (ఎస్ఎంబిలు) లావాదేవీలు నడపడానికి, వ్యాపారం చేయడానికి, అంతర్జాతీయంగా ఎదిగేందుకు తాము మద్దతునిస్తున్నట్లు పేఓనీర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ సిసోడియా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 60 మంది తమ నెట్‌వర్క్ పెంచుకుని, ఇన్‌సైట్లు పొంది, తమ వ్యాపారాలను అంతర్జాతీయంగా విస్తరించేందుకు వ్యూహాలు నేర్చుకున్నారన్నారు. గ్లోబల్ స్టార్టప్‌ల్లో హైదరాబాద్ 19వ స్థానంలో నిలిచిందన్నారు.

జిఆర్ఎం ఓవర్సీస్‌కు సల్మాన్ ప్రచారం



న్యూఢిల్లీ : ఎఫ్ఎంసీజీ కంపెనీ జీఆర్ఎం ఓవర్సీస్ లిమిటెడ్ తన బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను నియమించుకున్నట్టు ఆ సంస్థ ప్రకటించింది. తమ సంస్థ 10ఎక్స్ బాస్మతి రైస్, 10ఎక్స్ వీట్ ఫ్లోర్ (అట్టా)కు సల్మాన్ ప్రచారం కల్పించనున్నారని జీఆర్ఎం ఓవర్సీస్ ఎండీ అతుల్ గార్గ్ తెలిపారు. సల్మాన్‌తో ప్రచారం దేశంలోని అన్ని ప్రాంతాల వరకు, మధ్యప్రాచ్యం వంటి కీలక ఎగుమతి మార్కెట్‌లను మరింత అందిపుచ్చుకోవడానికి వీలుందన్నారు.

గ్రేసియాతో పటిష్టంగా మిరప మొలకలు

గోద్రెజ్ ఆగ్రోవెట్ వెల్లడి

నవతెలంగాణ : గ్రేసియాతో శుద్ధి చేసిన మిరప మొలకలు పటిష్టంగా, ఆరోగ్యంగా ఉంటాయని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్‌కె తెలిపారు. సరైన సమయంలో, సరైన పరిమాణంలో గ్రేసియాను వినియోగించటం ద్వారా, నర్సరీ యజమానులు పొలాల్లో మెరుగైన నాట్ల కోసం తెగులు లేని నారును పొందవచ్చన్నారు. దేశం మొత్తం సుగంధ ద్రవ్యాల ఎగుమతుల్లో 42శాతంగా ఉన్న మిరప పంటలు రైతుల అభ్యున్నతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. గ్రేసియా తెగుళ్లు, పర్యావరణ ఒత్తిళ్లకు మరింత నిరోధకతను కలిగి ఉన్న ఆరోగ్యకరమైన నారును అందిస్తుందన్నారు.

జడ్చర్లలో పిడిలైట్ రాఫ్ కొత్త తయారీ కేంద్రం

నవతెలంగాణ : పిడిలైట్ ఇండస్ట్రీస్ నుండి ప్రముఖ టైల్స్ ఎడ్హెసివ్ బ్రాండ్ అయిన రాఫ్ హైదరాబాద్ సమీపంలోని జడ్చర్లలో తమ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలిపింది. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఈశాన్య కర్నాటక మార్కెట్లలో అధిక నాణ్యత గల టైల్ ఎడ్హెసివ్ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి ఈ సదుపాయం తోడ్పడనుందని పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ పూరి తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియం ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకోనున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

సామ్‌సంగ్ నుంచి పది ఏఐ శ్రేణి వాషింగ్ మెషీన్‌లు

గుర్‌గావ్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ఏఐ ఆధారిత 10 రకాల వాషింగ్ మెషీన్‌లను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ నెలాఖరులో విడుదల చేయబోతున్న దాని రాబోయే ఫ్రంట్-లోడ్ ఎఐ పవర్డ్ వాషింగ్ మెషీన్ కోసం ఇటీవల టీజర్‌ను విడుదల చేసినట్లు పేర్కొంది. అద్భుతమైన మేడ్ ఇన్ ఇండియా శ్రేణి దేశీయ లాండ్రీ మార్కెట్‌లో గేమ్ ఛేంజర్‌గా ఉంటుందని భావిస్తున్నామని ఆ సంస్థ పేర్కొంది.

క్లారిటీ సిరీస్ ను లాంచ్ చేసిన బౌల్ట్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో నెంబర్ వన్ రేటెడ్ ఆడియో బ్రాండ్ గా గుర్తింపు తెచ్చుకున్న కంపెనీ బౌల్ట్, ఇప్పటికే ఎన్నో అద్భుతమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించిన బౌల్ట్... ఆడియ టెక్నాలజీలో అందరికంటే ముందంజలో ఉంది. దీంతో ఇప్పుడు మరోసారి తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు సిద్ధమైన బౌల్ట్.... తాజాగా టైలర్ మేడ్ టీడబ్ల్యూఎస్ క్లారిటీ 1 మరియు 3 ని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ లాంచ్ ద్వారా డిజైన్ మరియు ఆడియో టెక్నాలజీలో సరికొత్త బెంచ్ మార్క్ ని సెట్ చేయాలని భావిస్తోంది.

68వ సంవత్సరాల అనుభవాన్ని ప్రదర్శిస్తున్న డ్యూరోప్లై

నవతెలంగాణ-హైదరాబాద్ : డ్యూరోప్లై, ప్రముఖ ప్లైవుడ్ ప్లేయర్‌లలో అత్యంత గొప్ప వారసత్వం గలది, రాబోయే మేట్ సియ 2024లో తన అద్భుతమైన 68వ సంవత్సరం వారసత్వాన్ని అందిస్తూ అందమైన ఇంటి ఇంటీరియర్‌లను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉంది. డ్యూరోప్లై దాని అగ్రశ్రేణి ప్లైవుడ్, వెనీర్లు, డోర్లు బ్లాక్‌బోర్డ్‌ల శ్రేణితో కస్టమర్-కేంద్రీకృతఆవిష్కరణకు సంబంధించిన గొప్ప వారసత్వాన్ని ప్రదర్శిస్తోంది. మేట్ సియ అనేది భారతదేశపు అతిపెద్ద నిర్మాణ సామగ్రి ప్రదర్శన, ఆగస్ట్ 22-25, 2024న యశోభూమి ద్వారక, న్యూఢిల్లీలో జరుగుతుంది, బిల్డింగ్ మెటీరియల్స్ పరిశ్రమలోని సంస్థలన్నింటినీ ఒకే పైకప్పు క్రిందకు తీసుకువస్తుంది. అత్యుత్తమ నాణ్యమైన ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన డ్యూరోప్లై, ప్రదర్శనలో ప్రసిద్ధి చెందిన, గౌరవప్రదమైన అత్యంత ప్రజాదరణ గల సంస్థగా ఎదిగింది, టాప్ ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు, బిల్డర్లు ఛానెల్ భాగస్వాములు దీన్ని సందర్శిస్తారు.

ఆపరేషన్ హైడ్రా

- దూకుడుగా అక్రమ నిర్మాణాల కూల్చివేతలు
- వణికిపోతున్న రియల్టర్లు, అక్రమార్కులు
- చిన్న, మధ్యతరగతిపైనా కొరడా !
- సత్ఫలితాలిచ్చేనా ?

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

హైడ్రా...హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్..రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంస్థ. ప్రభుత్వ చెరువులు, నాళాలు, రోడ్లు, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణే లక్ష్యంగా రేవంత్ ప్రభుత్వం రంగంలోకి తీసుకొచ్చిన వ్యవస్థ. దీనికి సీనియర్ ఐపీఎస్ అధికారి ఎవీ రంగనాథ్‌ను కమిషనర్‌గా సర్కారు నియమించింది. అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం చట్టం రూపంలో బయటకొచ్చిన ఈ హైడ్రా ఇప్పుడు హైదరాబాద్ రాజధానితోపాటు హెచ్ఎండీఏ పరిధిలోనూ సంచలనాలను సృష్టిస్తున్నది. ఏండ్లుగా అక్రమార్కులు, కబ్జాదారుల చెరలో చిక్కుకున్న చెరువులు, నాళాలు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కవచంగా హైడ్రా అడుగులేస్తున్నది. వీరు, వారు కాదు ఎవరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే కొరడా తప్పదని ఆ సంస్థ చర్యలే స్పష్టం చేస్తున్నాయి. వచ్చిరాగానే దూకుడును ప్రదర్శిస్తున్నది. చిన్న , పెద్దా అని లేకుండా వేగంగా చర్యలు తీసుకుంటున్నది. చెరువులు, నాళాలను ఆక్రమించినా, బఫర్ జోన్‌ను అతిక్రమించి భవనాలు కట్టినా హైడ్రా నుంచి తప్పించుకోలేరని కమిషనర్ రంగనాథ్ అంటున్నారు. ఆయన గ్రేటర్ హైదరాబాద్, హెచ్ఎండీఏ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇప్పటికే ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, రియల్టర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న హైడ్రా, రానురాను తన విశ్వరూపాన్ని ప్రదర్శించే అవకాశం లేకపోలేదని సమాచారం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, రెవెన్యూ పోలీసు అధికారుల సమన్వయంతో హైడ్రా పనిచేస్తున్నది. ఇప్పటికే గండిపేట, మణికొండ, అమీన్‌పూర్, ఉప్పల్, రాజేంద్రనగర్, శివరాంపల్లి, శాస్త్రిపురం, గురు బ్రహ్మనగర్, మదీనగూడ, గాజులరామారం తదితర ప్రాంతాల్లో హైడ్రా కొరడా ఝులిపించింది. అక్రమంగా నిర్మించిన భవనాలను ప్రత్యేకమైన భారీ యంత్రాలతో నేలమట్టం చేస్తున్నది. ఎఫ్‌టీఎల్ పరిధి దాటి చెరువుల్లో చేసిన నిర్మాణాలను కుప్పకూలుస్తున్నది. ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులను సైతం లెక్కచేయకుండా చట్టమే పరమావధిగా ముందుకు నడుస్తున్నది. అడ్డుతగిలిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మహ్మద్ మెహబీన్‌పై కేసులు పెట్టింది. తద్వారా అక్రమార్కులను వదిలేది లేదని స్పష్టం చేసింది.



శివారుల్లో..

రాజధాని శివారు ప్రాంతాల్లో గత 10 నుంచి 15 సంవత్సరాలుగా ఫాంహౌజ్ సంస్కృతి భారీగా పెరిగింది. వీటి నిర్మాణం కోసం పక్కనున్న సర్కారు భూమి, లేదా అసైన్డ్ భూములను తమలో కలిపేసుకున్న పలుకుబడి కలిగిన ఎంతో మంది పెద్దలు ఉన్నారు. అంతెందుకు శివారుల్లోని ప్రతి ఇంజినీరింగ్ కాలేజీలో అసైన్డ్ భూములను నిబంధనలకు విరుద్ధంగా కొనేసుకోవడం, ఎస్సీ, ఎస్టీలను బెదిరించడం, కొంత మొత్తం చెల్లించి కలిపేసుకోవడం జరిగాయి. ఇందులో పెద్దపెద్ద నేతల ప్రమేయం ఉందనేది కాదనలేని సత్యం. వీటిపై హైడ్రా ఏం చేస్తుందనేది వేచి చూడాల్సిందే.

జన్వాడ..

ఒకవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుకు జన్వాడలో మార్గదర్శకాలకు విరుద్ధంగా ఫాంహౌజ్ ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండించారు. తాను లీజుకు తీసుకున్నానని చెప్పారు. అయితే కేటీఆర్ భార్య శైలీమ పేరుతో ఆ ఫాంహౌజ్ ఉందనే ధృవపత్రాలు సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. మరోవైపు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీద విమర్శలు వచ్చాయి. దానికి ఆయన స్పందిస్తూ తన ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించలేదన్నారు .అది నా ఇల్లు కాదనీ, తన కుమారుడిదనీ, అయినా నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే హైడ్రా అధికారులు కూల్చేయవచ్చని స్పష్టం చేశారు. హైడ్రా వ్యవహరిస్తున్న తీరుతో ఎమ్మెల్యే దానం నాగేందర్ అసహనానికి గురయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతానని చెబుతున్నారు. వీరే కాకుండా అంతర్గతంగా హైడ్రా కూల్చివేతల విషయంలో సీఎం రేవంత్‌ను కలిసేందుకు సెలబ్రీటీలు, బడా పారిశ్రామిక వేత్తలు ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. సీఎం అపాయింట్‌మెంట్ కోసం ప్రతిరోజూ ప్రయత్నం చేస్తున్నారని సమాచారం. కాగా హైడ్రా విషయంలో తామేమీ చేయలేమనే సంకేతాలను సీఎం పేషీ పంపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

ప్రత్యేక వ్యవస్థ

హైడ్రాను ప్రత్యేక వ్యవస్థగా తీర్చిదిద్దే ఆలోచనతోనే సర్కారు చట్టం చేసింది. 2500 చదరపు కిలోమీటర్ల పరిధిలో హైడ్రా పనిచేస్తున్నది. 3500 మంది సిబ్బందిని సర్కారు కేటాయించింది. 72 ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. భారీ యంత్రాలను హైడ్రాకు సమకూర్చింది. 259 మంది అధికారులు బాధ్యతల్లో ఉన్నారు. త్వరలో హైడ్రా కోసం ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజధానితోపాటు చుట్టుతా దాదాపు 1728 చెరువులు ఉండాలి. ఇందులో 1000 చెరువులు మాయమయ్యాయి. కేవలం 700 చెరువులు మిగిలాయి. వీటిపై హైడ్రా ప్రత్యేక దృష్టిని సారించింది. నాళాలు, చెరువుల ఆక్రమణకు సంబంధించి సుప్రంకోర్టు తీర్పులు సైతం ఉన్న సంగతి తెలిసిందే. పరిపాలనా సంస్కరణలో భాగంగా రేవంత్ సర్కారు హైడ్రాను ఉనికిలోకి తెచ్చింది.

ఇబ్బందుల్లో పేద, మధ్యతరగతి

హైడ్రా లక్ష్యం సరైనదే అయినా పేదలు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్ర రాజధానితోపాటు శివారు ప్రాంతాల్లో ఉపాధి, ఇతర అవసరాల కోసం నగరానికి వలస వచ్చిన పేదలు, మధ్యతరగతి ప్రజలు భారీగానే ఉన్నారు. అక్కడక్కడా ఇండ్లు కట్టుకుని పనిచేసుకుంటూ బతుకు తున్నారు. ప్రస్తుతం హైడ్రా దూకుడు మూలంగా చిన్న, మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా ఇబ్బంది పడే పరిస్థితి ఎదురవుతున్నది. వీరి పట్ల కఠినంగా వ్యవహరించొద్దని ఫోరం ఫర్ గుడ్ గవర్నెస్ అధ్యక్షులు పద్మనాభయ్య సర్కారుకు విజ్ఞప్తి చేశారు. చట్టం మంచిదేననీ, అక్రమంగా వ్యవహరించిన బడా బిల్డర్లు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల పట్ల కొరడా వేయాల్సిందేనని అంటున్నారు. చెరువులు, నాళాలు, రోడ్లను ఆక్రమించిన వారిని వదలకూడదని విజ్ఞప్తి చేశారు. ఇదిలావుండా గతంలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అనుమతులిచ్చిన ఇండ్లనూ కూల్చివేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. దీనిపై సర్కారు అప్రమత్తంగా ఉండాలనే డిమాండ్ ముందుకు వస్తున్నది.

'ఫార్మా'లో మరో ప్రమాదం

విశాఖ కలెక్టరేట్ : అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో ఘోర ప్రమాదం జరిగి 48 గంటల గడవక ముందే ఇదే జిల్లాలోని పరవాడ మండలంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో మరో ప్రమాదం గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత చోటుచేసుకుంది. సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ ఫార్మా కంపెనీలో రియాక్టర్ కెమికల్ లీకవడంతో మంటల వ్యాపించి నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు, విజయనగరం జిల్లాకు చెందిన ఒకరు తీవ్ర ఉన్నాయి. వారిని విశాఖలోని ఇండస్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తోటి కార్మికుల కథనం ప్రకారం... సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ ఫార్మా కంపెనీలోని బి-బ్లాక్ ఒకటో ఫ్లోర్‌లో ఆరు కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన రియాక్టర్ ఉంది. దీనిలోకి కెమికల్ నింపి ఛార్జింగ్ చేస్తున్నప్పుడు మ్యాన్‌హోల్ నుంచి కెమికల్ లీకవడంతో మంటల వ్యాపించాయి. ఆ సమయంలో సి-షిఫ్టు డ్యూటీలో ఉన్న షిఫ్టు ఇన్‌ఛార్జి విజయనగరానికి చెందిన కొవ్వాడ సూర్యనారాయణ, జార్ఖండ్‌కు చెందిన హెల్పర్లు రొయా అంగారియా, వైబన్ కొరా, లాల్‌సింగ్ తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కోరాకు 90 శాతం గాయాలవ్వడంతో ఆయన పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం వీరంతా విశాఖలోని ఇండస్ ఆస్పతిలో చికిత్స పొందుతున్నారు. వరుస ప్రమాదాల నేపథ్యంలో ఫార్మా కార్మికులు, ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ కంపెనీ ఎటువంటి భద్రతా చర్యలూ కార్మికులకు కల్పించకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. పరవాడ సిఐ బాలసూర్యారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని అనకాపల్లి ఎంపీ సిఎం.రమేష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పి దీపిక, పెందుర్తి ఎమ్మెల్యే పంచర్ల రమేష్ బాబు పరిశీలించారు.



బాధితులకు మెరుగైన చికిత్స : హోం మంత్రి అనిత

ప్రమాదంలో గాయపడి ఇండస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి పరామర్శించారు. బాధితులతో మాట్లాడి వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తామన్నారు. పరిశ్రమల నిర్వాహకులతో, అధికారులతో త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

సమగ్ర విచారణ జరపాలి : సీపీఐ(ఎం), సీఐటీయూ

ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, కోశాధికారి వివి.శ్రీనివాస రావులతో కలిసి ఘటనాస్థలాన్ని సందర్శించారు. లోకనాథం మాట్లాడుతూ గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. 24 గంటల్లో రెండు ఘటనలు జరిగాయంటే కంపెనీల యాజమాన్యాలు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నాయో అర్థమవుతోందని తెలిపారు. భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఫార్మా కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు.

అమెరికా అధ్యక్ష నామినేషన్‌ను ఆమోదించిన కమలాహారిస్

వాషింగ్టన్ : అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ డెమొక్రటిక్ పార్టీ 2024 అధ్యక్ష నామినేషన్‌ను అధికారికంగా ఆమోదించారు. వయోభారంతో వచ్చిన సమస్యల కారణంగా సతమతమవుతున్న ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ సొంత పార్టీ నుంచి వ్యతిరేకత రావడంతో పోటీ నుంచి తప్పుకుని, కమలా హారిస్‌ను తన వారసురాలిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. కమలా హారిస్ గెలుపొందితే.. అమెరికా అధ్యక్షురాలిగా ఎన్నికైన మొదటి మహిళ కానున్నారు.



చికాగోలో సోమవారం నుండి ప్రారంభమైన డెమొక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్ గురువారంతో ముగిసింది. పార్టీ ప్రతినిధులు, అధికారుల హర్షధ్వానాల మధ్య .. పార్టీ, లింగం, జాతితో సంబంధం లేకుండా ప్రతి అమెరికన్ తరపున అమెరికా అధ్యక్షురాలిగా మీ నామినేషన్‌ను తాను ఆమోదిస్తున్నానని అన్నారు. అమెరికన్లందరినీ ఏకం చేస్తానని, అమెరికా భవిష్యత్తు కోసం పోరాడతానని ప్రతిజ్ఞ చేశారు.

ఈ ఎన్నికలు.. మన దేశానికి గతంలోని ద్వేషం, విభజన యుద్ధాలను అధిగమించడానికి అమూల్యమైన, అనూహ్యమైన అవకాశాలను అందించాయని అన్నారు. ఏదైనా పార్టీ లేదా వర్గానికి చెందిన సభ్యులుగా కాకుండా అమెరికన్లుగా కొత్త మార్గాన్ని రూపొందించడానికి ఒక అవకాశమని హారిస్ అన్నారు.

తన ప్రత్యర్థి, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్‌పై విరుచుకుపడ్డారు. దేశాన్ని వెనక్కు తీసుకువెళ్లేందుకు యత్నిస్తున్నారని అన్నారు.

కుర్స్క్ ప్రాంతంపై

ఉక్రేనియన్ దాడి 'తప్పు'

నాటో సభ్యదేశం

రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోకి ఉక్రెయిన్ చొరబాటును హంగేరీ ఆమోదించదు. ఎందుకంటే బుడాపెస్ట్‌లోని ప్రభుత్వం "శాంతికి అనుకూలమైనది" అని హంగేరియన్ ప్రధాన మంత్రి కార్యాలయ అధిపతి గెర్గెలీ గులియాస్ చెప్పాడు. గురువారం మీడియాతో మాట్లాడున్న సందర్భంగా కొనసాగుతున్న ఉక్రేనియన్ దాడిపై హంగేరియన్ అధికారి గులియాస్ అలా వ్యాఖ్యానించాడు. "ఉక్రెయిన్ డిఫెండింగ్ మాత్రమే కాదు, దాడి కూడా చేస్తోంది. మేము కాల్పుల విరమణ, శాంతిని కోరుకుంటున్నాము" అని గులియాస్ అన్నాడు. మాస్కో, కీవ్‌ల మధ్య వివాదం దౌత్యపరమైన పరిష్కారానికి మార్గంలో ఎటువంటి అడ్డంకినైనా హంగేరీ అంగీకరించదని ఆయన చెప్పాడు.

కుర్స్క్ ప్రాంతంలోకి ఉక్రేనియన్ చొరబాటుపై గులియాస్ ప్రకటన యూరోపియన్ యూనియన్ మరియు నాటోలోని ఇతర అధికారుల వైఖరికి పూర్తి విరుద్ధంగా ఉంది. నాటో కూటమి అగ్ర దౌత్యవేత్త, జోసెప్ బోరెల్, అతను గత వారం ఉక్రేనియన్ విదేశాంగ మంత్రి డిమిత్రి కులేబాతో సమావేశమైనప్పుడు "ఉక్రేనియన్ ప్రజల పోరాటానికి యూరోపియన్ యూనియన్ పూర్తి మద్దతును పునరుద్ఘాటించారు" అని చెప్పాడు. "ఉక్రెయిన్‌కు ఆత్మరక్షణ హక్కు ఉంది, వారు కుర్స్క్‌లో తమ ఆపరేషన్ చేయగలరని స్పష్టంగా ఉంది" అని ఫిన్నిష్ ప్రధాన మంత్రి పెట్టెరి ఓర్పో నొక్కిచెప్పాడు. అయితే ఎస్టోనియన్ ప్రధాన మంత్రి క్రిస్టెన్ మిచల్ దాడిలో పాల్గొన్న ఉక్రేనియన్ దళాలకు శుభాకాంక్షలు తెలిపాడు.

ఫిబ్రవరి 2022లో రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్రతరం అయినప్పటి నుంచి హంగేరీ తటస్థ వైఖరిని అవలంబించింది. ఇది కీవ్‌కు మానవతా సహాయం అందించింది. కానీ



ఆయుధాలను పంపడానికి నిరాకరించింది. ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలను తన భూభాగం ద్వారా సైనిక సామాగ్రిని రవాణా చేయడానికి లేదా ఉక్రేనియన్ దళాలకు శిక్షణ ఇవ్వడానికి నిరాకరించింది. వాషింగ్టన్, బ్రస్సెల్స్ నుంచి బలమైన ఒత్తిడి ఉన్నప్పటికీ విక్టర్ ఓర్బన్ ప్రభుత్వం యూరోపియన్ యూనియన్ ఆంక్షలను విమర్శించింది. అవి రష్యా కంటే కూటమిని ఎక్కువగా దెబ్బతీశాయని విక్టర్ ఓర్బన్ వాదించాడు. మాస్కో వివాదం అంతటా కీవ్‌తో సంభాషణకు సంసిద్ధతను పదేపదే వినిపించింది. అయితే, కుర్స్క్ ప్రాంతంలోకి చొరబాటు ప్రారంభించిన కొద్దిసేపటికే ఉక్రెయిన్‌తో చర్చల గురించి మాట్లాడలేమని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నొక్కి చెప్పాడు.

ఆగస్టు 6న కుర్స్క్ ప్రాంతంలో చొరబాటు ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్ ఇప్పటికే 4,700 మంది సైనికులను, 68 ట్యాంకులు, 53 సాయుధ సిబ్బంది క్యారియర్‌లతో సహా అనేక వందల యూనిట్ల సైనిక పరికరాలను కోల్పోయిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది.

ప్రత్యేక సమాచారం

ఈజిప్ట్ హమాస్-ఇజ్రాయిల్ కాల్పుల విరమణ చర్చల

కొత్త రౌండ్‌ను నిర్వహిస్తోంది

రాయిటర్స్

గాజా కాల్పుల విరమణ ప్రతిపాదనపై చర్చల కోసం ఈజిప్ట్ అమెరికా, ఇజ్రాయిల్ ప్రతినిధులకు ఆతిథ్యం ఇస్తోందని రాయిటర్స్ గురువారం నివేదించింది. గాజాలో పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్‌ను నిర్మూలించేందుకు ఇజ్రాయిల్ అక్టోబర్ నుంచి పోరాడుతోంది. చర్చలు గురువారంనాడు ఈజిప్ట్ రాజధాని కైరోలో ప్రారంభమయ్యాయి. మే నుంచి ఇజ్రాయిల్ దళాలు ఆక్రమించిన గాజాతో ఈజిప్ట్ సరిహద్దు వెంబడి భద్రత కల్పించే ప్రణాళికలపై అధికారులు రాజీ కోరుతున్నారు. గాజా రెండు ఈజిప్టు భద్రతా వనరులను ఉదహరించింది. "తాకట్టు మార్పిడి ఒప్పందం కోసం చర్చలను కొనసాగించే లక్ష్యంతో ఇజ్రాయిల్ భద్రతా ప్రతినిధి బృందం కైరోకు చేరుకుంది" అని ఇజ్రాయిల్ స్టేట్ బ్రాడ్‌కాస్టర్ కాన్ కూడా నివేదించింది.

అక్టోబర్‌లో దక్షిణ ఇజ్రాయిల్‌లోకి హమాస్ ఆకస్మిక చొరబాటును ప్రారంభించిన తర్వాత శత్రుత్వాలు చెలరేగాయి. ఆ ఘర్షణలో దాదాపు 1,200 మంది ఇజ్రాయిలీ పౌరులు మరణించారు. హమాస్ మిలిటెంట్లు మరో 200 మందిని బందీలుగా పట్టుకున్నారు. పాలస్తీనా ఆరోగ్య అధికారులు ప్రకారం గాజాలో ఇజ్రాయిల్ సైన్యం క్రూరమైన ప్రతిస్పందన ఫలితంగా 40,000 మందికి పైగా పాలస్తీనా ప్రజలు



మరణించారు. 92,000 మందికి పైగా గాయపడ్డారు. పోరాడుతున్న వర్గాలను ఒక సంధి ఒప్పందంలోకి తీసుకు రావడానికి, ఇజ్రాయిల్ బందీలు, పాలస్తీనా ఖైదీలను విడుదల చేయడానికి చర్చలలో ఈజిప్టు, యునైటెడ్ స్టేట్స్, ఖతార్‌లతో పాటు నెలల తరబడి మధ్యవర్తిగా పనిచేసింది.

గత వారం ఖతార్ రాజధాని దోహాలో చర్చలు ముగిసిన తర్వాత కొత్త రౌండ్ సమావేశాలు రెండు రోజుల పాటు కొనసాగుతాయి. ఇక్కడ అమెరికా పది నెలల సంఘర్షణను ముగించడానికి "చివరి వంతెన ప్రతిపాదన" అని పిలిచింది. పశ్చిమ జెరూసలేంలో సోమవారం ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో గంటల తరబడి చర్చలు జరిపిన తర్వాత ఇజ్రాయిల్ నాయకుడు ఈ ప్రతిపాదనను ఆమోదించినట్టు విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ ప్రకటించాడు. చర్చలకు హాజరుకాని హమాస్, "నెట్జారిమ్ జంక్షన్, రఫా క్రాసింగ్, ఫిలడెల్ఫీ కారిడార్ ఆక్రమణను కొనసాగించాలని అతని పట్టుదలతో సహా "నెతన్యాహు షరతులకు అనుగుణంగా ఉండని "పేర్కొంటూ ప్రణాళికను తిరస్కరించింది.

ఈజిప్టు, గాజాలను కలిపే ఫిలడెల్ఫీ కారిడార్ నుంచి ఇజ్రాయిల్ దళాలు ఉపసంహరించుకోవాలని కైరో, హమాస్ డిమాండ్ చేస్తున్నాయి. ఇజ్రాయిల్ ఉత్తర ఆఫ్రికా దేశం నుంచి ఆయుధాలను అక్రమంగా రవాణా చేయడానికి మిలిటెంట్ గ్రూప్ ఉపయోగిస్తుందని పేర్కొన్న కీలక మార్గం. ముట్టడి చేయబడిన పాలస్తీనియన్ గాజా ఎన్‌క్లేవ్‌లోకి మానవతా సహాయం అందించటానికి ఇది ఒక ప్రధాన ప్రవేశ స్థానం. స్మగ్లింగ్ మార్గాలను మూసివేసినట్టు ఈజిప్టు ప్రభుత్వం చెబుతోంది. అయితే నెతన్యాహు అక్కడ దళాలను కొనసాగించాలని పట్టుపడుతున్నాడు. శాంతి చర్చలలో పాల్గొన్న ఒక అనామక దౌత్యవేత్తను ఉదహరిస్తూ, మధ్యవర్తులు "నెతన్యాహుపై ఒత్తిడి తీసుకువస్తేనే ఒక ఒప్పందానికి రావటానికి కుదురుతుందని గురువారం ఆలస్యంగా కాన్ న్యూస్ పేర్కొంది.